# భారతశక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 13 సంచిక: 62 | వరంగల్, గురువారం, 31 జూలై 2025 | పేజీలు: 8 | వెల: 1.00


## ఏపీ సీఐడీ మాజీ చీఫ్‌కు సుప్రీంకోర్టు షాక్

అమరావతి: ఏపీ సీబీసీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టు విచారణ రేపటికి (గురువారం) వాయిదా పడింది. సంజయ్ తరపు న్యాయవాది కపిల్ సిబాల్ గైర్హాజరవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంజయ్‌కి ముందస్తు బెయిల్ ఇస్తూ 49 పేజీల తీర్పును రాసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టుపై గత విచారణ సందర్భంగా జస్టిస్ అమానుల్లా ధర్మసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్‌ను పూర్తి చేసినట్లు ఉందని ధర్మాసనం తెలిపింది.

## బుల్లెట్ పేల్చిన వారికి.. కాంగ్రెస్ బిర్యానీ పెట్టింది: జేపీ నడ్డా ధ్వజం



దిల్లీ: కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ పాలనలో బాంబు పేలుళ్లు జరగని నగరమే లేదని కేంద్ర మంత్రి జేపీ నడ్డా (దుయ్యబట్టారు. వారి హయాంలో ఉగ్రవాదాన్ని చూసీచూడనట్లుగా వదిలేశారని మండిపడ్డారు. రాజ్యసభలో జరుగుతున్న 'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

"పహల్గాం దాడి, అనంతరం చర్యలపై ఇప్పుడు కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న వారు (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ).. గతంలో వారి పాలనను గుర్తుచేసుకోవాలి. వారి హయాంలో దిల్లీ, వారణాసి, ముంబయి ఇలా ఎన్నో చోట్ల బాంబు పేలుళ్లు సంభవించాయి. అప్పట్లో పేలుళ్లు జరగని నగరమనేదే లేకుండా పోయింది. వందల మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ.. ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పాకిస్థాన్‌పై ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదు. మనపై బుల్లెట్లు పేల్చిన వారికి కాంగ్రెస్ బిర్యానీ పెట్టింది. ఉగ్రదాడులు చేస్తున్న వారితో వాణిజ్య బంధాలు పెంచుకుంది" అని జేపీ నడ్డా మండిపడ్డారు.

పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిపివేతను కూడా కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయిందన్నారు. దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో మోదీ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోందని నడ్డా ఈ సందర్భంగా తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రదాడుల ఘటనలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. "ఉరిలో ఉగ్రదాడి తర్వాత ప్రధాని మాట్లాడుతూ.. బాధ్యులకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మూడు రోజుల తర్వాత మెరుపుదాడులు చేపట్టి ఉగ్ర లాంఛ్ ప్యాడ్లను భారత్ ధ్వంసం చేసింది. ఉగ్రవాదం విషయంలో భారత వైఖరి మారిందని చెప్పేందుకు ఆ ఘటనే ఉదాహరణ. మన ప్రతిస్పందన ఎలా ఉంటుందో శత్రువులకు ఈపాటికే అర్థమై ఉంటుంది" అని నడ్డా పేర్కొన్నారు.

## రహస్య టన్నెల్‌ను మూసేశారు.. పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెట్టారు..



పహల్గాం ఉగ్ర దాడి ముష్కరులను 'ఆపరేషన్ మహాదేవ్' ద్వారా హతమార్చామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మంగళవారం లోక్‌సభలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చ సందర్భంగా ఈవిషయాన్ని ఆయన ధ్రువీకరించారు. ఈ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు చివరిసారిగా ఎం-9, రెండు ఏకే 47 తుపాకులు ఉపయోగించారు. ఆ తర్వాత మూడు నెలల పాటు ఉగ్రవాదులు సులేమాన్, అఫ్గానీ, జిబ్రాన్ ఎవరికంటా పడకుండా దాక్కున్నారు. అయితే.. పాకిస్థాన్ జాతీయులైన వీరు తిరిగి తమ దేశానికి వెళ్లలేకపోయారు. భద్రతా దళాల వ్యూహం కారణంగా వారు తప్పించుకోలేకపోయారు.

పహల్గాం దాడి అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఉన్నతాధికారులు కశ్మీర్‌కు వెళ్లిన సమయంలోనే ఈ వ్యూహాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ముష్కరులు తిరిగి పాకిస్థాన్‌కు వెళ్లకుండా చూడాలని అమిత్ షా భద్రతా బలగాలకు స్పష్టంచేసినట్లు సమాచారం. ఉగ్రవాదులు వినియోగించిన 8 కి.మీ. మార్గాన్ని భద్రతా బలగాలు గుర్తించి.. ఆ ప్రాంతంలో సెక్యూరిటీని కట్టుదిట్టం చేశాయి. ముష్కరులు చొరబాటుకు ఉపయోగించిన ఓ రహస్య టన్నెల్‌ను భద్రతా బలగాలు గుర్తించాయి. ఆ సొరంగాలను వరదలతో ముంచెత్తించారు. దీంతో ఉగ్రవాదులు తప్పించుకునే మార్గం లేకుండా పోయింది. ఆ తర్వాత దళాలు ముష్కరులు ఉన్న ప్రాంతాన్ని ట్రాక్ చేసి.. వారిని మట్టుబెట్టాయి.

ఇక 'ఆపరేషన్ మహాదేవ్'లో చనిపోయింది పహల్గాంలో దాడికి పాల్పడిన వారా? కాదా? అనే విషయాన్ని నిర్ధరించుకున్న తర్వాతే పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేశారు. "ముగ్గురు ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న ఒక ఎం-9, రెండు ఏకే-47 తుపాకులను సోమవారం రాత్రి ప్రత్యేక విమానంలో శ్రీనగర్ నుంచి చండీగఢ్ పంపాం. అక్కడి కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో పరీక్షలు చేయించాం. ఆ తుపాకుల నుంచి తూటాలు ప్రయోగాత్మకంగా నిపుణులు పేల్చి చూశారు. అనంతరం ఖాళీ తూటాలను.. పహల్గాం వద్ద లభ్యమైన వాటితో పోల్చి చూశారు. పహల్గాం ఊచకోతలో వాడింది ఈ తుపాకులేనని మంగళవారం తెల్లవారుజామున 4.46 గంటలకు ఆరుగురు ఫోరెన్సిక్ నిపుణులు వీడియోకాల్ ద్వారా నాకు తెలియజేశారు" అని అమిత్ షా పేర్కొన్నారు.

## నన్ను కంట్రోల్ చేయకండి.. కస్సుమన్న జయాబచ్చన్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ కు ఆ పేరు పెట్టడాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ, వెటరన్ నటి జయా బచ్చన్ ) బుధవారంనాడు రాజ్యసభలో ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రదాడులో పలువురు మహిళలు సిందూరం కోల్పోతే మీరు 'సిందూర్' అని పేరు పెట్టడం ఏమిటని నిలదీశారు. అధికార పక్షం ఎంపీలు వెంటనే జోక్యం చేసుకునే ప్రయత్నం చేయడంతో 'నన్నువెవరూ అడ్డుకోవద్దు' అంటూ ఆమె కోపడ్డారు.

ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై పెద్దల సభలో రెండో రోజు జరుగుతున్న చర్చలో జయా బచ్చన్ మాట్లాడారు. పహల్గాంలోని బైసరాన్ వ్యాలీలో ఏప్రిల్ 22న ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనలో పలువురు మహిళలు భర్తలను కోల్పోయి, నుదుట సిందూరానికి దూరమయ్యారని, అలాంటప్పుడు 'సిందూర్' అనే పేరు పెట్టడంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. దీంతో అధికార పార్టీ ఎంపీలు కొందరు జోక్యం చేసుకునే ప్రయత్నం చేయడంతో జయాబచ్చన్ సీరియస్ అయ్యారు. 'మీరైనా మాట్లాడాలి, నేనైనా మాట్లాడాలి. మీరు మాట్లాడినప్పుడు నేను అడ్డుకోలేదు. మహిళలు సభలో మాట్లాడినప్పుడు నేను కూడా ఎప్పుడూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ప్లీజ్ మైండ్ యువర్ టంగ్' అని అన్నారు.

జయాబచ్చన్ పక్కనే కూర్చొన్న శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది ఒక దశలో జయాబచ్చన్‌ను శాంతపరిచే ప్రయత్నం చేశారు. దీంతో జయా బచ్చన్ ఆమెవైపు చూస్తూ 'ప్రియాంకా... నన్ను కంట్రోల్ చేయొద్దు' అని అన్నారు. జయాబచ్చన్ తిరిగి మాట్లాడుతూ, పహల్గాం ఉగ్రదాడి జరగడానికి ఇంటెలిజెన్స్ వైఫల్యమే కారణని తప్పుపట్టారు. 'మీరు ప్రజల విశ్వాసాన్ని

## గొర్రెల స్కాం కేసులో ఈడీ దూకుడు.. హైదరాబాద్‌లో 10 చోట్ల సోదాలు



హైదరాబాద్: గొర్రెల స్కాం కేసు విచారణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడుగా ముందుకెళ్తోంది. హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది.

గొర్రెల కుంభకోణం కేసులో ఈడీ విచారణను వేగవంతం చేసింది. ఈ స్కాం విలువ సుమారు రూ.700 కోట్ల వరకూ ఉంటుందని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు.

2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ(%ూజదీ%) తన దర్యాప్తులో గుర్తించింది.

గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్లు ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

## ప్రకాశ్‌రాజ్‌ను విచారిస్తున్న ఈడీ.. వెలుగులోకి సంచలన విషయాలు



%హైదరాబాద్: బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ అధికారులు సినీ నటుడు ప్రకాష్‌రాజ్‌కు ( నోటీసులు ఇవ్వడంతో ఇవాళ(బుధవారం జులై 30) విచారణకు హాజరయ్యారు. ప్రకాష్‌రాజ్‌ను మూడు గంటలుగా ఈడీ అధికారులు విచారిస్తున్నారు. దుబాయ్‌కి చెందిన బెట్టింగ్ యాప్స్ నుంచి ట్రాన్సాక్షన్ జరిగినట్లు గుర్తించారు. ప్రకాష్‌రాజ్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తున్నారు. దుబాయ్ నుంచి ఆపరేట్ అవుతున్న బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశారు ప్రకాష్‌రాజ్. సినీ ప్రముఖులకు బెట్టింగ్ యాప్స్ ద్వారా వచ్చిన సొమ్మును దుబాయ్‌లోనే పెట్టుబడులు పెట్టినట్లు అనుమానిస్తున్నారు ఈడీ అధికారులు.

అయితే, ఐదు సంవత్సరాల ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తున్నారు. తన బ్యాంకు స్టేట్‌మెంట్‌లను ఈడీకి అందజేశారు ప్రకాష్‌రాజ్. జంగిల్ రమ్మీ ద్వారా భారీగా ప్రకాష్‌రాజ్ లాభపడినట్లు గుర్తించారు. జంగిల్ రమ్మి యాప్ ద్వారా వచ్చిన నగదుపై స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తున్నారు. గతంలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై క్లారిటీ ఇచ్చారు ప్రకాష్ రాజ్. జంగిల్ రమ్మీతో కాంట్రాక్ట్ పూర్తి అయ్యాక.. మళ్లీ రెన్యూవల్ చేయలేదని.. మళ్లీ ఇంకెప్పుడు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయనని చెప్పుకొచ్చారు ప్రకాష్‌రాజ్. ఇవాళ సాయంత్రం వరకు ప్రకాష్‌రాజ్‌ను ఈడీ అధికారులు విచారించే అవకాశాలు ఉన్నాయి.

## బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల కౌంటర్..

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కౌంటర్ ఇచ్చారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామ సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు.



తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువులు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 2024-25 యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు.

కేంద్రం సప్లై చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్? రావు ఆరోపించారు. బ్లాక్? మార్కెట్ కు తరలివెళ్లిందని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరతకు సంబంధించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యమని అన్నారు.

# 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు: మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి పోలవరం , పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతి పై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతూ దయాఫ్రమ్ వాల్ 25,238 చదరపు మీటర్లు పూర్తి చేసి 40 శాతం పురోగతి సాధించింది. డయాఫ్రమ్ వాల్ 373 ప్యానల్స్ గాను, ఇప్పటికే క్రిటికల్ గా ఉన్న 130 ప్యానల్స్ పూర్తి చేయడం జరిగింది. వరద కాలంలో కూడా డయాఫ్రమ్ వాల్ పనులు ఆగకుండా, డివాటరింగ్ చేసుకుంటూ 2025 డిసెంబర్ కు పూర్తి చేస్తాం. గ్యాప్-1 ఎర్త్ కమ్ రాక్ ఫీల్ డ్యామ్ పనులు, 2026 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంగా జరుగుతున్నాయని అన్నారు.

గ్యాప్-2 ఈసిఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్స్ సిడబ్ల్యుసి, పిపిఏ ఆమోదం పొందిన వెంటనే నవంబర్ కు పనులు మొదలు పెడతాం. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకు వెళ్లేలా చంద్రబాబు లక్ష్యం కు అనుగుణంగా పనులు పూర్తి చేయాలి. పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతికి సంబంధించి నేషనల్ హైవే క్రాసింగ్ బ్రిడ్జ్ ల పనులు ఆగస్టు లోగా పూర్తి చేయాలి. గత ఐదు సంవత్సరాల పాలనలో పోలవరం ఎడమ కాలువకు ఒక్క రూపాయి గాని, ఒక తట్ట మట్టి పనులు గానీ చేయలేదని అన్నారు.

# హిందూవుల్లో ఐక్యత లేదు: ఎమ్మెల్యే రాజా సింగ్



హైదరాబాద్

ఎన్నో ఏళ్లుగా బంజారాహిల్స్ లో పూజలు నిర్వహిస్తున్న పెద్దమ్మ గుడి ని ఎందుకు కూల్చారు. అక్కడ గుడిని కూల్చే ముందు స్థానికంగా ఉండే భక్తులకు నోటీసులు ఇచ్చారా అని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలంలో ఆక్రమణ చేపడితే ముందుగా నోటీసులు ఇవ్వాలి. ప్రార్థనా మందిరాలు నోటీసులు ఇవ్వకుండా కూల్చరు . ఇతర నేతలను ఎందుకు పంపుతున్నారు.. నన్నెందుకు ఆపుతున్నారు. నేను వెళ్తే కార్యకర్తలు వస్తారు... వారిపై కేసులు అవుతాయి అని పోలీసులు చెబుతున్నారని అన్నారు.

గుడి వద్ద గొడవ చేయాలనేది మా ఉద్దేశం కాదు. ఏ చేతితో గుడి కూలగొట్టారో అదే చేతితో తిరిగి గుడి ని కట్టించాలి. ప్రభుత్వ భూమిలో మసీదులు, ధర్గాలు, చర్చీలు కట్టలేదా . వాటిని కూల్చే దుమ్ము ప్రభుత్వం కు ఉందా అని నిలదీసారు. హిందువుల్లో ఐఖ్యత లేదు అనే ఆలయాలు కూల్చేస్తున్నారు. గుడిని కూల్చివేయాలని ఆదేశించిన ఎమ్మార్వో తో పాటు ఇతర అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి . ఆలయం ఉన్నది ప్రభుత్వ స్థలం లో.. ఎవరి అయ్య స్థలమో కాదు. అక్కడ ఉన్న స్థలంలో వెయ్యి గజాలు ఆలయం కోసం కేటాయించాలి . ఇప్పటికే కాంగ్రెస్ హిందువులవ్యతిరేఖ పార్టీ అని పేరుంది. అదే పేరు కొనసాగాలంటే ఇదే తరహాలో వ్యవహరించండి . కానీ హిందూ సమాజం మాత్రం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు

# మత్స్య సంపద బహిరంగ దోపిడి

## బద్వేల్ కేంద్రంగా చేపల మాఫియా

ఎన్నో సంవత్సరాలుగా సాగుతున్న చేపల అక్రమ వ్యాపారం
సోమేశిల రిజర్వాయర్లో చేపల మాఫియా
వెనుక జలాల్లో వందల సంఖ్యలో వేటగాళ్లు
కోస్తా ప్రాంతం నుంచి అక్రమ వ్యాపారులు
రోజు లక్షల రూపాయల చేపల దోపిడి
మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు



బద్వేలు

చేపల మాఫియా దెబ్బకు సోమేశీల రిజర్వాయర్ మటాష్ అవుతుంది చాలా సంవత్సరాలుగా రిజర్వాయర్ లో చేపల దోపిడి జరుగుతుంది బద్వేల్ కేంద్రంగా చెపల మాఫియా డాన్ చాలా కాలంగా చెలరేగి పోతున్నాడు ఇతను గురించి సంబంధిత అధికారులు కూడా బాగా తెలుసుఅయినా అతను ఇచ్చే ముడుపులతో సంబంధిత అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉండడం అతని నైజం చేపలు పట్టేందుకు 30 నుంచి 40 వరకు లైసెన్సులు ఉన్న సోమేశుల వెనుక జలాల్లో వందల సంఖ్యలో వేటగాళ్లు చేపల వేట సాగిస్తున్నారు ఇంత తంతు జరుగుతున్న సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు దీంతో చేపల మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయింది

కోస్తా ప్రాంతం నుంచి వేటగాళ్లను దించి

సోమేశుల వెనుక జలాల్లో చేపల మాఫియా పిల్ల పెద్ద చేపలను ఉడ్చేచేస్తున్నారు చేపల వేటలో ఎంతో అనుభవం కలిగిన కోస్తా జిల్లాలో నుంచి వేటగాళ్లను తీసుకువచ్చి ప్రతిరోజు నిషేధిత వలలతో వేటాడుతున్నారు ఈ వలలు నిషేధించిన వీటితోనే చేపల వేట సాగిస్తున్నారు సైజుకు రాని చిన్నపిల్లలు సైతం బయటపడుతున్నాయి చేపలు పెద్దవి కాకుండా వాటి సంపద గండి కొడుతున్నారు నలుసు లాంటి చేపలు కూడా కుప్పులు తెప్పలుగా బయటపడుతున్నాయి చిన్న చేపలను ఎండ వేసి టన్నులకొద్ది అమ్ముకోవడం జరుగుతుంది చేపలు పట్టేవారికి ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇచ్చే జిల్లా లైసెన్స్ 30 నుండి 40 మంది వరకు మాత్రమే ఉండగా వందల మందితో వేట ఆడిస్తున్నారు మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహం 20000 రూపాయలు కోస్తా ప్రాంతం వారు తీసుకుంటు ఇక్కడికి వచ్చి చేపలు పడుతున్నారు జిల్లాలో ఉండే లైసెన్సులు కూడా ఫోటోలు ఒకరివి ఉంటే మరొకరి పేరుతో లైసెన్స్ ఉంటుందని సమాచారం

అసలైన మత్స్యకారులకు కష్టాలు

చేపల మాఫియా దాటికి అసలైన మత్స్యకారులు నాన ఇబ్బందులు పడుతున్నారు సోమేశిల రిజర్వాయర్లో చేపలు ఎదిగితే అవి వర్షాకాలంలో సగలేరు పెన్నా నది ప్రవహించేటప్పుడు నీటికీఎదురేగి వస్తాయి దీంతో ఆయా ప్రాంతాల పరివాహక మడుగుల్లో మత్స్యకారుడు వేటకు వెళ్లి జీవనం సాగిస్తారు ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేకపోవడంతో చివరకు చెన్నూరు ప్రాంతంలో చాలామంది మత్స్యకారులు మామిడి కోత కూలీలుగా వెళ్తున్నారు దీంతో వారి కుటుంబాలలో ఎక్కడలేని ఆందోళన ఉందగోపవరం అట్లూరు మండలంలోబద్వేలు నియోజకవర్గంలోని గోపవరం అట్లూరు మండలాల్లో సోమేశుల బ్యాక్ వాటర్ లో పెద్ద ఎత్తున చేపల వేట సాగుతుంది గోపవరం మండలం బ్రాహ్మణపల్లి గట్టుపల్లి ప్రాంతాలు అట్లూరు మండలంలోని బ్యాక్ వాటర్ లో చేపల వేట సాగుతుంది చేపల మాఫియా బ్యాక్ వాటర్ ప్రాంతంలో కూలీలను తిష్ట వేయించి వేట సాగిస్తుంది అక్రమ చేపల వేట యదేచ్చగా సాగుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు ఇటీవల గోపవరం మండలంలో చేపల లోడ్ తో వెళుతున్న వాహనాన్ని అటవిశాఖ అధికారులు పట్టుకొని డిపార్ట్మెంట్ కు అప్పగించారు అంతేకాదు నెల్లూరు రోడ్డులో రెండు చోట్ల చెక్ పోస్టులు ఉన్నప్పటికీ అక్రమంగా చేపల వాహనాలు తిరుగుతున్నాయి బద్వేలు కడప ప్రాంతంలో సుమారు 20 మంది చేపల వ్యాపారం సాగిస్తున్నట్లు సమాచారం=

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు

కౌతాళం

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ మహిళలు రాజానగర్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కౌతాళం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు అల్లూరి వెంకటపతి రాజు స్థానిక నివాసం లో కలిసి గత వైసిపి ప్రభుత్వంలో కౌతాళం గ్రామ ప్రజలకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఈచనహల్ దగ్గర వంక లోతట్టు ప్రాంతంలో కనీస సౌకర్యం లేని ఇంటి స్థలాలను ఇచ్చారని అందువల్ల మేం అక్కడ ఒక్కరు కూడా ఇల్లు కట్టుకోలేదని నివాసాలకు అనువైన ప్రదేశం కానందున ఆ పట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా ఊరికి దగ్గరలోనే మూడు సెంట్లు స్థలాన్ని ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చిన ప్రజలు.. ఆ అర్జీని, పట్టాలను పరిశీలించి వెంకటపతి రాజు మాట్లాడుతూ మన ప్రియతమా నాయకులు మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు తో మరియు రెవెన్యూ అధికారులతో చర్చించి కౌతాళం ప్రజలందరి సహకారంతో గత ప్రభుత్వంలో చేసిన తప్పులను సరిచేసి గ్రామానికి దగ్గరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు స్థలం వచ్చే విధంగా చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు.



# గొర్రెల స్కాం విచారణలో దూకుడు పెంచిన ఈడీ

హైదరాబాద్

గొర్రెల స్కాం కేసు విచారణలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడుగా ముందుకెళ్తోంది. హైదరాబాద్లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ లో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. గొర్రెల కుంభకోణం కేసులో ఈడీ విచారణను వేగవంతం చేసింది. ఈ స్కాం విలువ సుమారు రూ.700 కోట్ల వరకూ ఉంటుందని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు

# నేతన్నల రుణ మాఫీకి ప్రతిపాదనలు...

జయశంకర్ భూపాలపల్లి,

భూపాలపల్లి జిల్లాలో చేనేత కార్మికుల రుణమాఫీ కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హత కలిగిన 140 మంది చేనేత కార్మికుల రుణమాఫీకి సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి, రాష్ట్ర కమిటీకి సిఫారసు చేసినట్లు తెలిపారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. రుణమాఫీ ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భారం తగ్గి, వారి జీవనోపాధులు మెరుగుపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ ఏడీ శ్రీకాంత్ రెడ్డి, వరంగల్ సీఈఓ వజీర్ సుల్తాన్, ఎల్డిఎం తిరుపతి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, చేనేత శాఖ డిడి జయరాజ్, డిసిఏవో శైలజ, విచారణ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు. పాల్గొన్నారు.

# ప్రియుడి ఇంటిముందు మహిళ నిరసన

మేడ్చల్

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తనతో తనతో 20 ఏళ్లుగా ఉంటూ కాదని వేరే మహిళలతో అక్రమ సంబంధాలు కొనసాగిస్తూ తనకు న్యాయం చేయాలి అంటూ ఓ మహిళ ప్రియుడు అశోక్ ఇంటి ముందు ఆందోళనకు దిగింది. ఆమెకు మద్దతుగా పలు మహిళా సంఘాలు వచ్చాయి. అశోక్ మాత్రం తనకు ఆమెతో ఎలాంటి సంబంధం లేదని ముఖం చాట్ చేశాడు. రు తాను రాజకీయంగా ఎదుగుతున్నాడని కక్షపూరితంగా కొంతమంది ఉండి ఆమెను రెచ్చగొడుతున్నారని అశోక్ వాపోయాడు. శ్రీలత మాత్రం నంగునూరు అశోక్ తో గత 20 ఏళ్లుగా దాంపత్య జీవితం ఉన్నానని ఆరోపించిది. జవహర్ నగర్ పోలీసులకు, డిసిపి, డిప్యూటీ మేయర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఫిర్యాదులు చేసినానని ఎవరు పట్టించుకోవట్లేదు అని మహిళ వాపోయింది ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలి అంటూ వేడుకుంది.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

హైదరాబాద్

ఆపరేషన్ ముస్కాన్-చీఏ లో భాగంగా యల్.బి. నగర్ లో గల వాసవి ఆనంద నిలయం భవన నిర్మాణ కార్మికులకు, మేస్త్రీలకు, కాంట్రాక్టర్లకు, సూపర్వైజర్లకు బాలకార్మిక అవగాహనా సదస్సును పోలీసులు నిర్వహించారు. . బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం, వారి విద్యా అభివృద్ధికి తోడ్పడుదాం అనే నినాదం తో జరిగిన ఈ సదస్సులో రాచకొండ



మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (అఊఖఉ) సబ్ ఇనస్పెక్టర్ కె. రాములు మాట్లాడుతూ చైల్డ్ లేబర్ అంటే పిల్లలు చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పని చేయడం, చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పిల్లలు చేసే ఏదైనా పని చైల్డ్ లేబర్ అవుతుంది. 18 ఏళ్ల లోపు పిల్లలు చేసే ఏ పని అయినా, అది చాలా ప్రమాదకరమైనదిగా పరిగణించబడుతుంది. బాలకార్మిక వ్యవస్థను సమూలముగా కూకటివేళ్ళతో పెకలించి బాలల హక్కులను కాపాడటం, వారి భవిష్యత్తును నిర్మించాలని అన్నారు.

===========================

# అక్రమ ఇసుక డంపులపై అధికారుల కొరడా

పల్నాడు

పెదకూరపాడు నియోజకవర్గంలో అక్రమ ఇసుక తవ్వకాలపై అధికారులు దాడులు జరిపారు. కృష్ణానది పరివాహక గ్రామాలు చామర్రు ,అంబడిపూడిలో అధికారులు తనిఖీలు జరిపారు. 12 చోట్ల అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుక డంపులు గుర్తించారు. అనుమతులు లేకుండా నిల్వచేసిన 12 ఇసుక డంపులు అధికారులు సీజ్ చేసారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన స్టాక్ పాయింట్ నుంచే ఇసుక తీసుకెళ్లాలని . తహశీల్దార్ ఆదేశించారు.

# జల సౌద ముందు అవుట్సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

ఖైరతాబాద్,ఎర్రమంజిల్ జల సౌద కార్యాలయం ఎదుట ఔట్సోర్సింగ్ ఉద్యోగులు నిరసన చేపట్టారు. 5నెలలుగా తమకు జీతాలు చెల్లించడం లేదని వాపోయారు. నిరసన కార్యక్రమంలో తెలంగాణ ఔట్సోర్సింగ్ జే ఏ సి కమిటీ అధ్యక్షుడు పులి లక్ష్మయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ మహమ్మద్, బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులి లక్ష్మయ్య మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 5నెలలుగా జీతాలు చెల్లించడం లేదు అని నెలనెలా వారు వారి కుటుంబ సభ్యుల ఖర్చులు, ఇంటి అద్దె ఇంకా అనేకమైన సమస్యలు వారికి నెలకొని ఉన్నాయని తెలియజేశారు. అంతేకాకుండా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం వంటి చర్యలు మానుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. జొమాటో, స్విగ్గి లాంటి ఉద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ పట్ల ప్రభుత్వం చూపించకపోవడం అన్యాయమని అన్నారు. వెంటనే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు అన్ని చెల్లించి వారిని ఆదుకోవాలని లేనిపక్షంలో రాబోవు కాలంలో ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో రాజశేఖర్,సురేంద్ర కుమార్, నాగేందర్, మహమ్మద్ రయీస్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి.

జయశంకర్ భూపాలపల్లి,

రైతులకు సమస్య రాకుండా యూరియా సరఫరా చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి యూరియా లభ్యతపై వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు. కొన్ని చోట్ల పట్టాదారు పాసు పుస్తకం ఉన్నప్పటికి రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నారని అలా కాకుండా పట్టా పుస్తకం లేని రైతులకు ఆధార్ కార్డు ప్రామాణికంగా తీసుకుని రైతులకు యూరియా ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేసి, పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే నడపలేని సీఈవోలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కావాలని కొందరు దళారులు రైతులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిట్యాల మండలంలో యూరియా కొరత ఉంది, ప్రత్యాన్మయ ఏర్పాట్లు చేశారా లేదా కో అపరేటివ్ వ్యవస్థ వల్ల రైతులకు ఇబ్బంది రానీయొద్దని సహకార అధికారికి సూచించారు. చిట్యాల రైతులు మొగుల్లపల్లి వెళ్తున్నారు అందువల్ల వారికి సమస్యలు వస్తున్నాయని, చిట్యాలలో యూరియా విక్రయాలు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు నష్టం చేసే వ్యక్తులను ఉపేక్షించబోమని తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, మార్క్ ఫెడ్ అధికారి శ్యామ్, సహకార సంఘాల సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి

జయశంకర్ భూపాలపల్లి, రైతులకు సమస్య రాకుండా యూరియా సరఫరా చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి యూరియా లభ్యతపై వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు. కొన్ని చోట్ల పట్టాదారు పాసు పుస్తకం ఉన్నప్పటికి రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నారని అలా కాకుండా పట్టా పుస్తకం లేని రైతులకు ఆధార్ కార్డు ప్రామాణికంగా తీసుకుని రైతులకు యూరియా ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేసి, పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే నడపలేని సీఈవోలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారత శక్తి



## ఆర్టీసీ బస్సులో భారీ మొత్తంలో డబ్బు తరలింపు

ఒంగోలు

విజయవాడ-నెల్లూరు ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న భారీ మొత్తంలో డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరు టోల్ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓ బ్యాగును పరిశీలించగా.. అందులో రూ.49.45 లక్షల నగదును గుర్తించారు. నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తాడేపల్లిగూడెనికి చెందిన మణికంఠను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## సినిమా థియోటర్ లో అగ్నిప్రమాదం ఫర్నిచర్ దగ్దం

నెల్లూరు

కావలిలో స్రవంతి సినిమా థియేటర్ లో అగ్నిప్రమాదం జరిగింది. థియేటర్ లో కొన్ని ఆధునీకరణ పనులు చేస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనలో ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమైంది. మంటలు భారీగా ఎగసిపడ్డాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. గురువారం నాడు ఈ థియేటర్ లో విజయదేవరకొండ కింగ్ డం మూవీ రిలీజ్ కానుంది. ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఘటనాస్థలిని పరిశీలించారు. పెను ప్రమాదం జరగకుండా మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బందిని అభినందించారు.

## దివ్యాంగ్గుల ఉపకరణాల కొరకు ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి

### అదనపు కలెక్టర్ విజయలక్ష్మి


జయశంకర్ భూపాలపల్లి,

జిల్లాలోని దివ్యఅంగులకు ఉపకరణాలను జారీ చేయడానికి అర్హుల ధ్రువ పత్రాలను పరిశీలన పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యఅంగుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుదారుల ధ్రువ పత్రాల పరిశీలన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. త్వరలోనే అర్హుల జాబితాను ప్రకటించి వారికి అవసరమైన ఉపకరణాలను అందిస్తామని తెలిపారు. రిట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వెహికల్, లాప్ టాప్, హై గ్రేడ్ వీల్ చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్, టాబ్స్, 5జి స్మార్ట్ ఫోన్స్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో, బ్యాటరీ ఆపరేటింగ్ వీల్ చైర్ తదితర ఉపకరణాల కొరకు దరఖాస్తులు వచ్చినట్టు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి జి. మల్లీశ్వరి, జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని, డీఆర్డీఓ పీడీ, ఇంచార్జి డీఎంహెచ్ఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు

### 12 పెట్టెల్లో దాచిన రూ.11 కోట్లు సీజ్ చేసిన సిట్

హైదరాబాద్



ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో భారీ నగదు పట్టుబడింది. ఏ 40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్లో సిట్ తనిఖీలు జరిపింది. శంషాబాద్ మండలం కాచారంలోని ఫామ్హౌస్లో డబ్బు స్వాధీనం చేసుకున్నారు. ఏ1 కసిరెడ్డి ఆదేశాలతో డబ్బు దాచినట్టు వరుణ్, చాణక్య అంగీకరించినట్లు సమాచారం. 2024 జూన్లో డబ్బు దాచినట్టు సిట్ అధికారులు గుర్తించారు. సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ బాలెడ్డి పేర్లపై ఫామ్హౌస్ ఉన్నట్టు గుర్తించారు.

## శ్రీహరిపురంలో రికాలింగ్ చంద్రబాబు

### పాల్గొన్నరోజా

చిత్తూరుచిత్తూరు జిల్లా విజయపురం మండలం శ్రీహరిపురం, కోటేశ్వరమ్మ ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో నిర్వహించిన రికాలింగ్ చంద్రబాబు కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం రాక ముందు ప్రతి ఆడబిడ్డ నిధి కింద ప్రతి కుటుంబానికి ప్రతి మహిళకు 15,000 ఇస్తానని హామీ ఇచ్చారని, రాష్ట్రంలో అర్హులు సుమారు 2 కోట్ల 75 లక్షల మంది ఉన్నారని, ఒక్కొ క్కరికి సంవత్సరం మూడు నెలలు లకు 15,000 చొప్పున ఇవ్వాల్సిన మొత్తం 35 వేల కోట్లు రూపాయ లతో ఆడవారికి వెన్నుపోటు చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్. కానీ అధికారంలోకి వచ్చాక ఒక్కరికి కూడా ఇవ్వకుండానే ఆ హామీని తుడిచిపెట్టేశారని,ఇది ఆడబిడ్డలపై చేసిన పెద్ద మోసం అని ఆరోపించారు.

# కొలిమిగుండ్లలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి

## అనం రామనారాయణ రెడ్డికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం...



కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బుధవారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పర్యటించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు ఏడు కోట్ల 50 లక్షలు రూపాయలతో ఆలయ పునర్నిర్మాణ పనులను నూతనంగా చేపట్టారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కుంబాభిషేకం మహోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి అనం రామనారాయణ రెడ్డికి ముందుగా కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి. ఆర్ .లక్ష్మీరెడ్డి, ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి, ఇంకా మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి మంత్రులకు కనీవిని ఎరుగని రీతిలో పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి అనం రామనారాయణ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి అనం రామనారాయణరెడ్డి కుంబాభిషేకం మహోత్సవంలో పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. 500 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం ఎంతో శుభ పరిణామమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు రాంకో సిమెంట్ యాజమాన్యం వారు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ అధినేత రామరాజు, రాంకో సిమెంట్ ప్రతినిధులు, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మీరెడ్డి, వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, తోట పరమేశ్వర్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, తుమ్మలపెంట తోట అమర్నాథ్ రెడ్డి, తోట నాగ మల్లారెడ్డి, బాయికాటి బ్రదర్స్, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, మంచాల మద్దిలేటి రెడ్డి, కోటపాడు శివారెడ్డి, కళ్యాణ్ రెడ్డి, సురపురెడ్డి విశ్వనాథరెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, కలవటాల కృష్ణ రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, నిమ్మకాయల దస్తగిరి, ఎర్రగుడి రాజగోపాల్, సురేష్ నాయుడు, లోకనాథ్ రెడ్డి, దాసరి గోపాల్, వేణు యాదవ్ , చిన్నపరెడ్డి, బెలుం రాఘవరెడ్డి,నంద్యాల ప్రసాద్, రామ్మోహన్ నాయక్, బొట్టు స్వామి, అందే రాము, టైలర్ వెంకట్రాముడు, మందా విజయ్, సత్య,ఇంకా కొలిమిగుండ్ల గ్రామ నాయకులు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సమిక్ష

## సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు



మంథని

కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సమిక్ష సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని విలువైన సలహాలు సూచనలను అందించారు.హైదరాబాద్లోని గాంధీభవన్లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల వారీగా కాంగ్రెస్ పార్టీ సమిక్ష సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సమిక్ష సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు.ఈ సమావేశాల్లో పార్టీ సంఘటన, రాబోయే ఎన్నికల ప్రణాళికలు, ప్రభుత్వ సామినేటెడ్ పదవుల భర్తీపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమిక్ష సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ఉపాధ్యక్షులు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ చిట్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# ఏపీ లో సెమీ కండక్టర్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి

## ఐవిపి సెమీ ఫౌండర్ రాజా మాణిక్యంతో మంత్రి లోకేష్ భేటీ

సింగపూర్:

ఐవిపి సెమి ఫౌండర్ రాజా మాణిక్యంతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్లో సెమీకండక్టర్ పరికరాల తయారీ కేంద్రం లేదా చిప్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు రాష్ట్ర పారిశ్రామిక క్లస్టర్లలో అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఎంఖ సెమీ పర్యావరణ వ్యవస్థ-నిర్మాణ నైపుణ్యాన్ని ఉపయోగించి పరికరాల తయారీకి పార్ట్ సరఫరాదారులుగా ఆంధ్రప్రదేశ్ ఓూఓఇలకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. భారతదేశ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో తమిళనాడుకు పొరుగున ఉన్న ఎపి ప్రాంతీయ సహకారాన్ని తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజా మాణిక్యం తెలిపారు.

డిటిడిఎస్ సిఇఓ చక్రవర్తితో భేటీ

డిటిడిఎస్ గ్రూప్ సిఇఓ బిఎస్ చక్రవర్తితో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఆఖా పర్యావరణ వ్యవస్థ నిర్మాణ నైపుణ్యాన్ని ఉపయోగించి పరికరాల తయారీకి ఆంధ్రప్రదేశ్ ఓూఓఇలకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. భారతదేశ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో ప్రాంతీయ సహకారాన్ని గుర్తించి తమిళనాడుతోపాటు ఎపి సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## ప్రజలకు చేరువయ్యేందుకు పల్లె నిద్ర

అవనిగడ్డకృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజవర్గం ప్రజలకు చేరువయ్యేందుకు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు. మంగళవారం రాత్రి అవనిగడ్డ మండలం పులిగడ్డలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి నెల రెండు రోజులు ఎస్ఐ స్థాయి అధికారులతో పల్లె నిద్ర కార్యక్రమం చేయిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకోవటం కోసం పల్లె నిద్ర చేపట్టినట్లు తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రశాంత వాతావరణం ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు.

## ఈడీ విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

హైదరాబాద్

బెట్టింగ్ యాప్ల ప్రమోషన్ కేసులో టాలీవుడ్ నటుడు ప్రకాశ్ రాజ్కి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో విచారణ కోసం ఆయనను ఈడీ అధికారులు బుధవారం హాజరుకావాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రకాశ్ రాజ్ విచారణకు హజరయ్యారు. కాగా, ఈడీ నోటీసులు అందుకున్న వారిలో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి తదితరులు కూడా ఉన్నారు

## పోలీసు స్టేషన్ ముందు మహిళ ఆత్మహత్యాయత్నం

మచిలీపట్నం

చిలకలపూడి పోలీస్ స్టేషన్ ఎదుట ఓ తల్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపుతోంది. బాధి తురాలు మేకల శివ పార్వతి అనే మహిళ తన కుమార్తెకు న్యాయం జరగకపోవడమే కారణమని పేర్కొంటోంది. శివ పార్వతి కుమార్తె జాహ్నవి, పల్లపాటి అభినవ్ అనే యువకుడిని ప్రేమించి, అతను పెళ్లి చేసుకుంటానని నమ్మించి నాలుగు రోజుల క్రితం తీసుకెళ్లినట్టు కుటుం బ సభ్యులు చెబుతున్నారు. అభి నవ్, తెలుగుదేశం పార్టీకి చెందిన మచిలీపట్నం మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కుమారుడిగా గుర్తించబడ్డాడు.ఇప్పుడు అభినవ్ మౌనం పాటించడంతో, ప్రేమలో మోసపోయిన యువతికి న్యాయం చేయాలని తల్లి శివ పార్వతి ప్రయత్నించగా, పోలీసులు సహకరించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై స్టేషన్ ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం

సింహాచలం

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా కొనసాగుతున్న వరద.

శ్రీశైలం

శ్రీశైలం జలాశయానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. ఎనిమిది గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు అధికారులు నీరు విడుదల చేసారు. ఇన్ ఫ్లో 2,66,325 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 2,82,478 క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, ప్రస్తుత నీటిమట్టం 882.80 అడుగులు. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

## గుంత లోకి దూసుకుపోయిన ఆర్టీసీ బస్సు ప్రయాణిలు సురక్షితం

సంగారెడ్డి


మునిపల్లి మండలంలోని పెద్ద లోడీ గ్రామ శివారులో ఆర్టీసీ బస్సుకు ప్రమాదం తప్పింది. ఆర్టీసీ బస్సు స్టీరింగ్ రాడు విరిగి గుంతలోకి వెళ్ళింది. ప్రయాణికులు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మక్తక్యాసారం నుంచి తిరిగి వస్తుండగా ఘటన చోటు చేసుకుంది.

## బాలాపూర్ గణనాథుడి పనులు ప్రారంభం

### స్వర్ణగిరి దేవాలయ నమూనాలు సెట్టింగ్స్ ప్రారంభం

రంగారెడ్డి

రెండు తెలుగు రాష్ట్రాల్లో గణనాధుని లడ్డు అంటేనే గుర్తొచ్చేది బాలాపూర్.ఈ లడ్డుకు విశేషమైన ఆదరణ కూడగట్టుకున్నది. 2025వ సంవత్సరానికి బాలాపూర్




వినాయకుని మండపం సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి దేవాలయ నమూనా ఏర్పాటు చేస్తున్నామని, నమూనాలు వనులు షామీర్పేట్ లో కళాకారుల ప్రారంభించినట్లు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం కొత్త ఆకర్షణతో ప్రజలను ఆకట్టుకుంటున్న బాలాపూర్ గణనాధుడు ఈ సంవత్సరం మరో కొత్త నమూనాతో ప్రజలను ఆకట్టుకోబోతున్నాడని అధ్యక్షులు తెలిపారు.

# పాయల్ రాజ్‌పుత్ ఇంట తీవ్ర విషాదం

## ఆమె తండ్రి కన్నుమూత

టాలీవుడ్ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ ఇంట విషాదం నెలకొంది. ఆమె తండ్రి 'విమల్ కుమార్ రాజ్ పుత్ (68) కన్నుమూశారు. ఈ నెల 28న సాయంత్రం హైదరాబాద్‌లో అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు ఈరోజు (జూలై 30న) ఢిల్లీలో నిర్వహించనున్నారు.

పాయల్ రాజ్‌పుత్ తన తండ్రితో ఉన్న అనుబంధాన్ని



గుర్తు చేసుకుంటూ... "నా పక్కన లేకపోయినా, మీ ప్రేమ నన్ను ప్రతిరోజూ నడిపిస్తుంది. మీ చిరునవ్వు, మీ గొంతు, మీ ఉనికి నాకు చాలా గుర్తుంది. మీరు ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోవచ్చు, కానీ నా హృదయం నుండి ఎప్పటికీ వెళ్ళిపోరు. లవ్ యు నాన్న.." అంటూ పోస్టు చేసింది.పాయల్ రాజ్‌పుత్ 'ఖీచీ 100', 'వెంకీ మామ', 'మంగళవారం' వంటి చిత్రాలలో నటించి పాపులర్ అయ్యారు. ప్రస్తుతం ఆమె ముని దర్శకత్వంలో తెరకెక్కుతున్న "వెంకటలచ్చిమి" అనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు.

విషాదం నుంచి పాయల్ రాజ్‌పుత్ త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ప్రముఖులు, సినీ పరిశ్రమలోని పలువురు ఆమె కుటుంబానికి సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# కేబినెట్ లోకి ఎమ్మెల్సీ గ్రీష్మ...?

కడప, జూలై 29,

ఏపీలో మంత్రివర్గ విస్తరణ పై రకరకాల చర్చ నడుస్తోంది. జూనియర్లను తప్పించి సీనియర్లకు అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతోంది. విపక్ష వైసిపిని ఎదుర్కోవడంలో మంత్రులు వెనుకంజలో ఉన్నారని సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు టాక్ నడుస్తోంది. అందుకే ఓ నలుగురు మంత్రులను తప్పించి.. ఫైర్ బ్రాండ్లను క్యాబినెట్ లోకి తీసుకుంటారని గత కొంతకాలంగా విస్తృతమైన చర్చ నడుస్తోంది. అయితే ఈ ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ ఖండించింది. అయితే సాధారణంగా తెలుగుదేశం పార్టీలో ఒక ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది. ఏదైనా అంశంపై లీకులు ఇచ్చి.. ప్రచారం జరిగేలా చేస్తారు. దానిపై వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకు సైతం చంద్రబాబు మొగ్గు చూపిన నేపథ్యంలో రకరకాల చర్చ అయితే సాగుతోంది. అయితే ఈసారి శాసనమండలి నుంచి మంత్రివర్గంలోకి ఒకరిద్దరిని తీసుకుంటారని తెలుస్తోంది. అదే జరిగితే ఎవరికి ఇస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీ. ఆ సమయంలో చంద్రబాబు సీనియర్ నేతలను మంత్రులుగా తీసుకున్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు పొంగూరు నారాయణ ఎమ్మెల్సీలుగా ఉండేవారు. వారిని క్యాబినెట్ లోకి తీసుకున్నారు చంద్రబాబు. ఇద్దరూ సీనియర్ నేతలే. టిడిపి ఆవిర్భావం నుంచి యనమల రామకృష్ణుడు సేవలందిస్తూ వచ్చారు. ఒక్కసారి మాత్రమే స్పీకర్ గా పని చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి మంత్రి అవుతూ వచ్చారు. అయితే 2014 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. ఎమ్మెల్సీగా ఉండగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మరోవైపు పార్టీకి విస్తృత సేవలు అందించినందుకు నేరుగా మంత్రివర్గంలోకి నారాయణను తీసుకొచ్చారు. తరువాత ఎమ్మెల్సీ ని చేశారు.అయితే ఈసారి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. కానీ శాసనమండలి నుంచి ఎవరిని క్యాబినెట్లోకి తీసుకోలేదు. యనమల రామకృష్ణుడు ఎమ్మెల్సీగా ఉన్నా ఆయనను పరిగణలోకి తీసుకోలేదు. మంత్రివర్గం విషయంలో అసలు శాసనమండలిని టచ్ చేయలేదు. అయితే 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పట్లో ఎమ్మెల్సీగా ఉన్న మోపిదేవి వెంకటరమణను మంత్రిని చేశారు జగన్. అయితే కొద్ది కాలానికి ఆయన రాజ్యసభకు నామినేట్ అయ్యారు. అప్పట్లో ఎమ్మెల్సీల జోలికి వెళ్లలేదు. ఎమ్మెల్యే లక్కీ అవకాశం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇప్పుడు చంద్రబాబు కూడా శాసనమండలి జోలికి వెళ్లకుండా క్యాబినెట్ కూర్పును పూర్తి చేశారు. అయితే ఈసారి విస్తరిస్తే మాత్రం శాసనమండలి నుంచి ఒకరిద్దరిని తీసుకునే అవకాశం కనిపిస్తోంది.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పే యువ నేతలకు అవకాశం ఇస్తారని కూడా తెలుస్తోంది. ఆ లెక్కన శాసనమండలిలో కావలి గ్రీష్మ ఉన్నారు. ఆమె సీనియర్ నాయకురాలు ప్రతిభా భారతి కుమార్తె. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై ఓ రేంజ్ లో విరుచుకుపడతారు అన్న పేరు ఉంది. గతంలో మహానాడు వేదికగా ఏకంగా తొడ గొట్టి మాట్లాడారు. చంద్రబాబు దృష్టిని ఆకర్షించగలిగారు. మొన్నటి ఎన్నికల్లో ఆమె ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. కానీ సమీకరణలో భాగంగా చంద్రబాబు అవకాశం ఇవ్వలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమెకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి దక్కింది.

## డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా..

# స్కూల్ యాజమాన్యందే బాధ్యత

### ప్రతి స్కూల్ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి

### పాఠశాలల, కళాశాల బస్ ల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి:

### పెద్దపల్లి డీసీపీ కరుణాకర్.

గోదావరిఖని

గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్,కళాశాల యజమానులు మరియు బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు కార్యక్రమం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని అడ్డగుంట పల్లి లోని ఆద్య బంకెట్ హాల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై పలు ఆదేశాలు, సూచనలు చేశారు.స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని డీసీపీ పేర్కొన్నారు.స్కూల్ బస్సు డ్రైవర్ లకు పోలీస్ వారి తరుపున ముఖ్యమైన సూచనలు చేశారు ?పిల్లల భద్రత కోసం మీరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి, విద్యార్థులను ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి మరియు బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.?ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించండి. ?విద్యార్థుల భద్రత కోసం విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు జాగ్రత్త వహించండి. బస్ పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయం గా ఏర్పాటు చేయాలి. ?బస్సును ప్రతిరోజూ తనిఖీ చేయండి. టైర్లు, బ్రేక్లు మరియు ఇతర ముఖ్యమైన



భాగాలను పరిశీలించండి. ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని యాజమాన్యం కు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోండి. ?విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించండి. బస్సులో ప్రవర్తన ఎలా ఉండాలో వారికి చెప్పండి. ?విద్యార్థులు మీ బస్సులో సురక్షితంగా ప్రయాణించేందుకు మీరు బాధ్యత వహించాలి అనే విషయం గుర్తుంచుకోండి.?మొదటగా ప్రథమ చికిత్స కిట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచండి. బస్సులో అగ్నిమాపక యంత్రం ఉందని ఉంచుకోవాలి. ?డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండండి. ? సమయపాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించండి. ? విద్యార్థులతో ఓపిక, సహనం గా ఉంటూ మంచి ప్రవర్తన తో ఉండండి. ? పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడానికి, యాజమాన్యం, తల్లితండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించండి. ? మీకు అవసరమైనప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోండి. ? బస్సులో భద్రత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎప్పటికప్పుడు గుర్తు చేయండి, అవగాహన కల్పించండి.?ఈ సూచనలను అనుసరించడం ద్వారా, మీరు పాఠశాల బస్సును సురక్షితంగా నడపగలరు మరియు విద్యార్థుల రక్షణ, భద్రత సురక్షితంగా ఉంటుంది.?స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

## ప్రజలకు మెరుగైన వైద్యం అందివ్వాలి



జయశంకర్ భూపాలపల్లి,

ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను దహనం చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఉత్తమమైన ఎరువుగా వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించి అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వ్యర్థాల దహన వాటికను పరిశీలించి దహన ప్రక్రియ, నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సరస్వతి ఘాట్ వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచే దిశగా ఈ చర్యలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అంటువ్యాధులు బారిన. పడకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చికిత్స తీసుకుంటున్న ప్రజలను ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వ్యాధులు బారిన పడి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోందని స్నానాలు చేసే భక్తులకు గోదావరిలోకి వెళ్లకుండా హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు శాఖ నిరంతరం గోదావరి వద్దకు వచ్చే భక్తులపై నిఘా ఉంచాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే స్పందించాలని గోదావరి నీటి మట్టం ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తే తీర ప్రాంత ప్రజలకు తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు వంటి అత్యవసర వనరులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో స్థానిక రెవెన్యూ అధికారులను లేదా కంట్రోల్ రూమ్ 90306 32608నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. పిండ ప్రదానం చేయు భవనాన్ని అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హలో బిసి చలో గోవా పోస్టర్ ఆవిష్కరించిన బీసీ సంక్షేమ

కరీంనగర్

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ము కరంపురలోని మహాత్మజ్యోతి బాపూలే మైదానంలో హలో బిసి చలో గోవా పోస్టర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మేమెంతో.. మాకంత అనే నినాదంతో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరిద్దాం అని బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ ఆగస్టు 7న జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం బిపి మండల్ డే ప్రతి రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని , ఈసారి ఆయన జయంతిని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం గోవా యూనివర్సిటీ దగ్గర సాంటాక్రోచ్ గోవాలో అఖిలభారత జాతీయ ఓబీసీ పదవ మహాసభను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్నట్లు తెలిపారు . ఓబిసి మహాసభ విజయవంతం చేయాలని 42 శాతం అసెంబ్లీలో ఆమోదప్ప పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ బీసీలకు న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్లతో జాతీయ ఓబీసీ మహాసభలో అనేక తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. బీసీల అభివృద్ధి దేశాభివృద్ధిగా బీసీల జెండా ఢిల్లీ కోటపై ఎగరవేయాలని డిమాండ్లతో ప్రధానికి వినతి పత్రం సమర్పించి రాష్ట్రపతితో ఆమోదించేల చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నా రోజు రాకేష్ చారి , యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ , బియ్యని తిరుపతి బోయిని ప్రశాంత్, జ్యోతి, శ్రావణి, అరుణ , తిరుమల, రాజ్ కుమార్ , గుమ్మడి శ్రీనివాస్, కుసుంబా ఆదర్శ్, చింటూ, దుప్పటపల్లి మురళి తోపాటు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సోదరికి సోదరుల 'రక్షా'బంధన్

### వెలుస్తున్న రాఖీ దుకాణాలు...

### ప్రారంభమైన సందడి

హైదరాబాద్ జూలై 30

హిందువులు సాంప్రదాయబద్ధంగా జరుపుకునే గొప్ప పర్వదినం రాఖీ పండుగ. దీనిని రక్షాబంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని కూడా పిలుస్తారు .ఈ సంవత్సరం ఆగస్టు 9వ తేదీ శనివారం ఈ పండుగ జరుపుకో నున్నారు . కుల , వర్గం ,ప్రాంతం అని గాని... పేద, మధ్య, సంపన్నులు అని కానీ ఈ పండుగకు భేదం లేదు. అందరూ సమానంగా ఈ పండుగ జరుపుకుంటారు. కుటుంబాల మధ్య సఖ్యత ఏర్పడుతుంది. అనుబంధాలు, బంధుత్వాలు మరింత బలపడతాయి. ఆరోజు





ఎక్కడ చూసినా కోలాహలంగా కనిపిస్తుంది. రాఖీ అమ్మే దుకాణాలు ఈ సందర్భంగా ప్రత్యేకంగా వెలుస్తాయి. రాఖీ ల తయారీ కళాత్మకంగా ఉంటుంది. రక రకాల రంగులు, డిజైన్ల లో ఇవి ఆకర్షణీయంగా కనువిందు చేస్తాయి.పది రూపాయల నుండి వందలు, వేల రూపాయల వరకు వీటి ధరలు ఉంటున్నాయి.

మణికట్టు కు రాఖీ

సోదరీ సోదరుల మధ్య పవిత్ర అనుబంధానికి రాఖీ పండుగ ఒక సూచిక. చేతి మణి కట్టుకు రాఖీ కడతారు. మొదట నుదుట తిలకం దిద్దుతారు. స్వీట్లు తినిపించి తలపై అక్షింతలు చల్లి.. మా సోదరులను.. చల్లగా చూడాలని అంటూ ఆ దేవున్నీ ప్రార్థిస్తారు. ఈ సందర్భంగా బట్టలు, దుస్తులు ,డబ్బులు బహుమతులుగా ఇస్తుంటారు. అన్న అయితే చెల్లికి ...చెల్లి అయితే సోదరులకు ఆశీర్వాదాలు అందజేస్తారు ..అలాగే ఆశీర్వాదం కూడా తీసుకుంటారు .

రాఖీ కట్టేందుకు శుభసమయం

ఆగస్టు 9వ తేదీ శనివారం శ్రావణ పూర్ణిమ. ఆరోజు తెల్లవారు నుండి మధ్యాహ్నం వరకు రాఖీ కట్టేందుకు శుభ సమయం. ఈ సమయంలోనే రాఖీ కడితే అష్ట ఐశ్వర్యాలు... సుఖశాంతులు కలుగుతాయని పండితులు చెబుతున్నారు. లేని పక్షంలో పురాణాల ప్రకారం... శుభ సమయంలో ద్రౌపది తన అన్న కృష్ణుడికి రాఖీ కట్టింది, అందుకే ఆపదలో ఆ భగవానుడు ఆమెను రక్షించాడు. అదేవిధంగా సూర్పనఖ తన అన్న అయిన రావణుడికి అశుభ సమయంలో రాఖీ కట్టిందని ...ఫలితంగా రావణుడు తన సామ్రాజ్యాన్ని, ప్రతిష్టను కోల్పోయాడని కూడా పండితులు వివరిస్తున్నారు.

వీటిని గిఫ్ట్ లుగా ఇవ్వరాదు

సమాజంలో సెంటిమెంట్లు ఎక్కువ. రాఖీ కట్టిన సోదరీమణులకు పర్ఫ్యూమ్ లు, గాజు వస్తువులు, గడియారాలు, పదునైన వస్తువులు ,నలుపు రంగు బట్టలు లేదా దుస్తులు ఇవ్వరాదని పెద్దలు చెబుతున్నారు. అదే విధంగా డబ్బులు కూడా ఇవ్వటం సమంజసం కాదంటున్నారు. కాగా చాలామంది మాత్రం అమ్మా... నీకు నచ్చిన దుస్తులు, వస్తువులు కొనుక్కోమని డబ్బులు ఇవ్వడం లేదా... వారే అడగటం కూడా మనకు తెలిసిందే.

పూర్ణిమ తిథి

పూర్ణిమ తిథి ఆగస్టు 8వ తేదీ తెల్లవారుజామున 02.12 గంటలకు ప్రారంభమై 9వ తేదీ మధ్యాహ్నం 1.24 గంటలకు ముగుస్తుందని పండితులు చెబుతున్నారు.

రాఖీ ఎన్ని రోజులు ధరించాలి

రక్షాబంధన్ నాడు ముందు దేవుడికి హారతి ఇచ్చి, ఆ తరవాత సోదరుడికి హారతి ఇచ్చి, సోదరుడి నుదుట కుంకుమ బొట్టు పెట్టాలి.అక్షింతలు శిరస్సు పై చల్లి ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఆపై స్వీటు తినిపించి సోదరుడికి రాఖీ కట్టాలి.21 రోజులు లేదా జన్మాష్టమి వరకు మణికట్టు నుండి రాఖీని తొలగించవద్దు అని చెబుతుంటారు.చాలా సార్లు కొంతమంది రాఖీ కట్టిన వెంటనే కానీ ,కొన్ని గంటల తరువాత గానీ,వారి మణికట్టు నుండి రాఖీని తొలగించడం మంచిది కాదంటారు.పండితులు, శాస్త్రాలు, నమ్మకాల ప్రకారం సోదరుడు కనీసం 21 రోజులు లేదా జన్మాష్టమి వరకు తన మణికట్టు నుండి రాఖీని తొలగించకూడదు. అయితే ఇవన్నీ కూడా వారి వారి ఆచారాలు, సంప్రదాయాలను బట్టి ఆధారపడి ఉంటాయి. మొత్తం మీద ఈ పండుగ అనుబంధాలను, ఆత్మీయతలను మరింత పెంచుతుంది. ఉత్తమ మానవ విలువలను సుసంపన్నం చేస్తుంది.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో గర్షకుర్తిలో బోర్ ప్రారంభం

చొప్పదండి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నిధుల సహకారంతో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో పోచమ్మ టెంపుల్ వద్ద భక్తుల సౌకర్యం కోసం బుధవారం బోర్ ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్ , చిందం అంజన్ కుమార్,సౌత్ జోన్ ఉపాధ్యక్షుడు కొడిత్యాల సురేష్, శక్తి కేంద్రం ఇంచార్జి ఆంజనేయులు దాసరి,బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు  పోచమ్మ గుడి అధ్యక్షుడు దాది మోహన్ ,రామస్వామి,రాజశేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్ ఎక్స్పీరియన్స్ సెంటర్ ను సందర్శించిన మంత్రి లోకేష్ బృందం

సింగపూర్:

రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బృందం సింగపూర్ సెసిల్ స్ట్రీట్ లోని మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ ఎఐ గోస్టోర్ లోని వివిధ పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, ఎఫ్ఎస్ఐ, తయారీ, వినియోగదారు పరిశ్రమల్లో ఎఐ వినియోగ దృశ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎక్స్ పీరియన్స్ సెంటర్ ప్రత్యేకతలను వివరిస్తూ... వ్యాపారులు, వినియోగదారులు, ప్రేక్షకుల కోసం సంయుక్తంగా రిటైల్, ఎడ్యుకేషన్ మద్దతును అందించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.  ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్‌లు, పరిశ్రమ పరిష్కారాలను ఊహించడం, ఆవిష్కరణల వర్క్‌షాప్‌లు, హ్యాండ్స్-ఆన్ ల్యాబ్‌లు, క్లయింట్ల డిజిటల్ పరివర్తన మార్గాలపై దృష్టి సారించడం వరకు ఇక్కడ తమసేవలు విస్తరించినట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ కేంద్రాలను ఎఃఓ, ఆవశ్రీశ్రీ వంటి కీలకమైన ఓతిఇతీనీబనీటబి కస్టమర్లు, ప్రభుత్వ రంగ సంస్థలు టెక్నాలజీ ఇంటిగ్రేషన్, ట్రాన్స్ఫర్మేషన్ కోసం ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ఎఃఓ-ఓతిఇతీనీబనీటబి ఎక్స్‌పీరియన్స్ జోన్ ప్రత్యేకంగా క్లయింట్‌లకు ఒళిబీతీవ, అనీజూతిశ్రీనీబి వంటి సాంకేతికతలను ఉపయోగించి ంఎ-ఆధారిత వ్యాపార పరిష్కారాలను చూపడంలో సహకరిస్తుందని చెప్పారు. అనంతరం ఎక్స్ పీరియన్స్ సెంటర్ చాంబర్ లో మైక్రోసాఫ్ట్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్, సెలా హెడ్ జాస్మిన్ బేగం, సిటిఓ మార్క్ సౌజాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.

# విడాకుల వలన విలువలు తగ్గించుకుంటున్నారు

## ఓపిక,అడ్జెస్ట్మెంట్ వల్లనే బంధాలు నిలబడతాయి

### యాంకర్, నటి, అందాల ముద్దుగుమ్మ అనసూయ

హైదరాబాద్ జూలై 30

ఓపిక,అడ్జెస్ట్మెంట్ వల్లనే బంధాలు నిలబడతాయి. ఈ జనరేషన్ వారికి అంత ఓపిక లేదని అందాల ముద్దుగుమ్మ అనసూయ పేర్కొంది.అయితే ఈ మధ్య విడాకుల వలన విలువలు తగ్గించుకుంటున్నారన్నారు. ఇక మన అన్నతో మనకి విడాకులు ఉండవు. అమ్మతో విడాకులు ఉండవు.. అక్కతో ఉండవు. కానీ కేవలం భార్యతోనే ఉంటుంది. పెళ్లి అనే దానికి మన భారతీయ సాంప్రదాయంలో ఇచ్చేటంత గౌరవం మరెక్కడ కూడా ఇవ్వరన్నారు.యాంకర్‌గా, నటిగా అశేష ప్రేక్షకాదరణ దక్కించుకుంది. ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే అనసూయ గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ కుర్రాళ్లకి కంటిపై కునుకు లేకుండా చేస్తుంటుంది. ఇక ఇంటర్వ్యూలలో ఆమె ఏ విషయంపైనైన చాలా ఓపెన్‌గా మాట్లాడుతుంది. తాజాగా తన భర్తకి సంబంధించిన కొన్ని విషయాలు చెప్పుకొచ్చి అందరిని ఆశ్చర్యపరిచింది మా ఆయన పర్‌ఫెక్ట్ అని అందరు అనుకుంటారు. కాని ఆయన కూడా అందరి మగాళ్లలాగే . మా ఇద్దరి మధ్య కూడా కొన్ని సందర్భాలలో గొడవలు అయ్యాయి. నేను వెళ్లి కొంతమందిని కలవడం. కొంతమందితో సినిమాలు చేయడం ఆయనకి నచ్చలేదు. ఆ సమయంలో చాలా ఇబ్బందులు పడుతూ గొడవలు పడ్డ సందర్భాలు కూడా ఉన్నాయి. నేను హీరోలతో.. పెద్ద పెద్ద స్టార్‌లతో.. గుడ్ లుకింగ్ పీపుల్స్‌తో ఇంట్రాక్ట్ అయినప్పుడు చాలా ఇబ్బంది పడేవారు. అబ్బాయిల మనస్తత్వమే అది. నన్ను ఫ్లర్ట్ చేయడం కావచ్చు.. కాంప్లిమెంట్ కావచ్చు.. ఆయన తీసుకోలేరు. సాధారణంగా అందరు కూడా అనసూయ భర్త అన్నీ చేయనిస్తాడు, అన్నింటికి ఒప్పుకుంటాడు అని అందరు అనుకోవచ్చు. వాడు చేతకాని వాడు అని కూడా అంటారు.

అదృష్టం ఏంటంటే మా ఆయనకి తెలుగు రాదు. సోషల్ మీడియాలో కామెంట్స్ పట్టించుకోడు. ఆయనలా ఉండాలని ఎన్నోసార్లు అనుకుంటాను.నేను మా ఆయనతో ఉన్నట్టు వేరే వాళ్లతో ఉండలేను. నాకు వేరే వ్యక్తి బ్యాడ్‌గా అనిపిస్తే.. నేను అతనికి బ్యాడ్‌గా కనిపిస్తా. అది హ్యూమన్ బిహేవియర్ అంతే. నేను కూడా మా ఆయనతో ఇన్‌సెక్యూరీగా ఫీల్ అయిన సందర్భాలు ఉన్నాయి. అనసూయకి అసూయ అనేది వాళ్ల ఆయన దగ్గర మాత్రమే ఉంటుంది. ఇంకెక్కడా ఉండదు. నేను మోస్ట్ సెక్యూర్డ్ పర్సన్‌ని. ఆయన కూడా అలాగే ఫీల్ అవుతారు అని అనసూయ పేర్కొంది.

# ఆగస్టు 1న సీఎం చేతుల మీదుగా గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన

**ఆగస్టు 2,3 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో ఏపీటీడీసీ ఎగ్జిబిషన్ ఏర్పాటు.**
**.తద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం**
**నవంబర్ 14, 15వ తేదీన వైజాగ్ లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్..**
**తద్వారా రాష్ట్రానికి  భారీగా పెట్టుబడులు వస్తాయని నమ్మకం**
**వివరాలు వెల్లడించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

అమరావతి/నిడదవోలు:

కేంద్ర ప్రభుత్వ సహకారంతో సాస్కి పథకం క్రింద వైఎస్సార్ కడప జిల్లాలో రూ. 78 కోట్లతో చేపట్టనున్న ప్రతిష్టాత్మక గండికోట పర్యాటక ప్రాజెక్టుకు ఆగస్టు 1న సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరుగనుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం నిడదవోలులో మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ జమ్మలమడుగులో ఇంటింటికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తయిన అనంతరం మధ్యాహ్నం గండికోట ప్రాజెక్టుకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం ఆగస్టు 2,3 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తద్వారా అక్కడున్న ఔత్సాహిక పెట్టుబడిదారులను,పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించి పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అంతేగాక నవంబర్ 14, 15వ తేదీన వైజాగ్ లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ నిర్వహించాలని సీఎం నిర్ణయించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అందులో భాగంగా ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం కమిటీకి ఛైర్మన్ గా మంత్రి లోకేష్, ఇతర సభ్యుల్లో తాను ఒకడినని తెలిపారు. తద్వారా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లను రాష్ట్రానికి ఆహ్వానించనున్నామన్నారు. ఈ నేపథ్యంలో టూరిజం సెక్టార్ లో కొత్త పెట్టుబడులు తీసుకురావడానికి పార్ట్ నర్ షిప్ సమ్మిట్ ఉపకరిస్తుందన్నారు.  ఏపీలో గతంలో సీఎం చంద్రబాబునాయుడు హయాంలో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ ప్రతి ఏటా జరిగేదని గుర్తుచేశారు. వైజాగ్ లో జరిగిన అనేక సమ్మిట్ లలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సీఎం చంద్రబాబునాయుడు సహకారహస్తాన్ని అందుకొని పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. గడిచిన ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఏనాడు కూడా పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధానాన్ని అవలంభించలేదన్నారు. పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామన్న ఆలోచన చేయలేదన్నారు. ఏదో మొక్కుబడిగా ఒకసారి సమావేశం నిర్వహించి మమ అనిపించారని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మళ్లీ పార్ట్ నర్ షిప్ సమ్మిట్ లపై దృష్టి పెట్టారని ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తాయని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి,

యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పూల బొకే ఇచ్చి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం రూ.42.64 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాది కోర్సులు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, రెండేళ్ల కాలపరిమితితో ఉన్న కోర్సులు బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్సుడ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ పురుషులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 102 సీట్లు ఉన్నాయని, నియోజకవర్గం విద్యార్థులు ఇటి అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకుముందు ఉదయం మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలను తెలిపే గోడపత్రికని ఆవిష్కరించారు.

====================================

# కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న, రైతాంగ వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి...

జమ్మికుంట,

బుధవారం రోజున  ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండలం మహాసభ తిప్పరపోయిన శ్రీకాంత్, అధ్యక్షతన నిర్వహించారు.  మహాసభను ఉద్దేశించి వర్ణ వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ, కేంద్రలోని బిజెపి ప్రభుత్వం నూతన మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని.  సి2 ప్లస్ 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, రైతు రుణాలు రద్దు చేయాలని, కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, ఇండో అమెరికన్ ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్లు తిరస్కరించాలని, ఉపాధి హామీ పథకం 200 రోజులకు, రోజువారీ కూలీ రూ.600కు పెంచాలని,  విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ,నూతన వ్యవసాయ మార్కెట్ పాలసీని వెంటనే రద్దు చేయకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కేటాయించి, కొనుగోలు చేయాలన్నారు. ఈ మహాసభలో  తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము, జవాజి అనిల్,  వోజ్యోతుల రవి, నల్లగొండ రమేష్, కౌశిక్, వెంకటేశ్వర్లు, సురేష్, కుమార్, ప్రశాంత్, ఎల్లయ్య,  శ్రీకాంత్, తిరుపతి, మల్లయ్య, రైతులు, పాల్గొన్నారు..

# మంత్రి ఉత్తమ్ కి దమ్ముంటే.. కన్నేపల్లి పంపుహౌజ్ ప్రారంభించాలి: ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

సూర్యాపేట

మంత్రి ఉత్తమ్ కి దమ్ముంటే.. కన్నేపల్లి పంపుహౌజ్ ప్రారంభించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు. పన్నెండు  మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు పోదాం దమ్ముందా. తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నాశనం చేస్తున్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టులు కట్టొద్దని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కూలిందని.. లక్షకోట్లు పోయినయ్ అని దొంగ ప్రచారాలు చేస్తున్నరు. 100 కిలోమీటర్ల మేర సోరంగ మార్గం.. ఆసియా ఖండంలోనే అతి పెద్ద మోటర్లు పెట్టినాం. బనకచర్లకు అవకాశం ఇస్తున్నతెలంగాణ ద్రోహి రెవంత్ రెడ్డి. రెవంత్ ను ముఖ్యమంత్రి చేసిందే మోదీ.. రాహుల్ కీ సోయి లేదు.. తెలంగాణ మూటల కోసం రాహుల్ వున్నాడని అన్నారు.

11 సంవత్సరాల మోదీ పాలన లో తెలంగాణకు చేసిందేమి లేదు. బీజేపి, బీఆర్ఎస్ లో విలీనం అయిన ఒప్పుకోం. కేసీఆర్,కేటీఆర్ పై బూతు మాటలు మాట్లాడుకుండ ఉండలేడు రేవంత్. హామీలు పక్కదారి పట్టించడం కోసమే తిట్టడం మొదలు పెట్టిండు రేవంత్. ఫోన్ల ట్యాపింగ్ ల విషయంలో కాంగ్రెస్ మంత్రులను ఎందుకు పిలవట్లేదు సిట్. తమిళనాడు లో స్టాలిన్, బెంగాల్ లో మమత మీద రైడ్స్ జరిగితే.. తెలంగాణలో కేసీఆర్ మీద జరుగుతున్నాయి. ప్రభుత్వం వచ్చాక సర్కస్ ఆడిపిస్తం బిడ్డా జాగ్రత్త. తెలంగాణ హక్కులను కాపాడుకుంటం.. ఎలాంటి త్యాగాలకైన సిద్దంగ ఉంటమని అన్నారు.

# ప్రపంచాన్ని వణికించిన 10 అత్యంత శక్తివంతమైన భూకంపాలు

న్యూ డిల్లీ జూలై 30

;రష్యా తీరంలోని కంచట్కా  ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్స్క్ తూర్పు దిశగా 136 కిలోమీటర్ల దూరంలో అత్యంత శక్తిమంతమైన భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రతను 8.7గా గుర్తించారు. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇదే తొలిసారి. ఈ భూకంపం తీవ్రతతో రష్యాతోపాటు జపాన్, అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది    దాదాపు 30 దేశాలపై ఈ సునామీ ఎఫెక్ట్ పడింది. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ ప్రపంచాన్ని వణికించిన 10 అత్యంత శక్తివంతమైన భూకంపాల  గురించి వివరాల్లోకి వెలితే...

1,600 మందిని బలితీసుకున్న గ్రేట్ చిలీ భూకంపం..

దక్షిణ అమెరికా దేశమైన చిలీని 1960లో అత్యంత శక్తిమంతమైన భూకంపం సంభవించింది. బియోబియో ప్రాంతంలో 9.5 తీవ్రతతో భూమి కంపించింది. ఈ భూకంపం ధాటికి చిలీ అతలాకుతలమైంది. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ భూకంపాన్ని వాల్డివియా భూకంపం లేదా గ్రేట్ చిలీ భూకంపం అని పిలుస్తారు. ఇప్పటి వరకూ ప్రపంచ వ్యాప్తంగా నమోదైన భూకంపాల్లో ఇదే అత్యంత శక్తివంతమైనది. ఈ భూకంపం ధాటికి 1,655 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు రెండు మిలియన్ల మందికిపైగా  నిరాశ్రయులయ్యారు.

అలస్కాను కుదిపేసిన గుడ్‌ఫ్రైడే భూకంపం..

1964లో అమెరికా రాష్ట్రమైన అలస్కాను భారీ భూకంపం కుదిపేసింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 9.2గా నమోదైంది. ఈ భూ ప్రకంపనల ధాటికి సునామీ అలలు అలస్కా నగరాన్ని ముంచెత్తాయి. ఈ విపత్తులో 130 మంది ప్రాణాలు కోల్పోయారు. 2.3 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఈ భూకంపాన్ని గ్రేట్ అలస్కా లేదా గుడ్‌ఫ్రైడే భూకంపంగా పిలుస్తారు.

సుమత్రా దీవులను కుదిపేసిన భూకంపం.. 2.80 లక్షల మంది మృతి

2004లో ఇండొనేషియాలోని సుమత్రా దీవుల్లో భూకంపం సంభవించింది. 9.1 తీవ్రతతో సంభవించిన ఈ ప్రకంపనలకు సుమత్రా-అండమాన్ దీవుల్లో సునామీ వచ్చింది. ఈ విపత్తులో దక్షిణాసియా, తూర్పు ఆఫ్రికా అంతటా 2,80,000 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది నిరాశ్రయులయ్యారు.

'గ్రేట్ తోహోకు' 15 వేల మంది బలి..

2011లో జపాన్‌ను భారీ భూకంపం తాకింది. తోహోకు ప్రాంతంలో 9.1 తీవ్రతతో భూమి కంపించింది. ఈ భూకంపం ధాటికి వచ్చిన సునామీ 15 వేల మందిని బలి తీసుకుంది. దాదాపు రెండు లక్షల మంది నిరాశ్రయులను చేసింది. ఈ భూకంపాన్ని గ్రేట్ తోహోకు భూకంపంగా పిలుస్తారు.

ప్రపంచంలోనే తొలిసారి..

1952లో ప్రపంచంలోనే తొలిసారి రష్యాలోని కమ్చట్కా క్రై ప్రాంతంలో 9 తీవ్రతతో భూమి కంపించింది. ఈ భూకంపం ధాటికి హవాయిలో కూడా ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. దీంతో భారీ సునామీ వచ్చింది. ఈ విపత్తులో భారీగా ఆస్తినష్టం సంభవించింది.

చిలీలో 8.8 తీవ్రతతో భూకంపం..

చిలీలోని బియోబియో ప్రాంతాన్ని మరోసారి భూకంపం వణికించింది. 2010లో 8.8 తీవ్రతతో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. క్విరిహ్యూ నగరం సమీపంలో చోటుచేసుకున్న ప్రకంపనలకు 523 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 3,70,000 ఇళ్లు ధ్వంసమయ్యాయి.

ఈక్వెడార్-కొలంబియా భూకంపంతో 1500 మంది బలి

1906లో ఈక్వెడార్‌ను 8.8 తీవ్రతతో సంభవించిన భూకంపం వణికించింది. ఎస్మెరాల్డాస్ ప్రాంతంలో సంభవించిన ఈ ప్రకంపనలకు సునామీ విధ్వంసం సృష్టించింది. ఈ విపత్తులో 1,500 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ భూకంపాన్ని ఈక్వెడార్-కొలంబియా భూకంపం అని పిలుస్తారు.అమెరికాలోని అలస్కాలో గల ర్యాట్ దీవులకు సమీపంలో 1965లో 8.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపం ధాటికి 35 అడుగుల ఎత్తైన సునామీ అలలు ఎగసిపడ్డాయి.1950లో అరుణాచల్ ప్రదేశ్‌లో 8.6 తీవ్రతతో భూమి కంపించింది. ఈ ప్రకంపనలకు భారీ భవంతులు ఊగిపోయాయి. ఈ విపత్తులో 780 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ భూకంపాన్ని 'అస్సాం-టిబెట్' భూకంపంగా పిలుస్తారు.ఇండోనేషియాలోని ఉత్తర సమత్రా తీరంలో 2012లో భారీ భూకంపం సంభవించింది. 8.6 తీవత్రతో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భూకంపం తీవ్రత ఎక్కువే అయినప్పటికీ ప్రాణనష్టం మాత్రం తక్కువే

====================================

# రిమ్స్ మెడికల్ కళాశాలలో హాస్టల్ గదిలో ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య

ఆదిలాబాద్ జూలై 30 (

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న రాజస్థాన్‌కు చెందిన సాహిల్ చౌదరి (19) అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం గదిలో ఒక్కడే ఉన్న సాహిల్ చౌదరి తన గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. రూములో ఉండే మిగతా స్నేహితులు వచ్చి సాహిల్‌ను పిలిచినా పలకకపోవడంతో తలుపు తీసే ప్రయత్నం చేశారు. తెర్చుకోకపోవడంతో తలుపులు పగలగొట్టి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు.వెంటనే తోటి విద్యార్థులు ఆయనను రిమ్స్‌కు తరలించారు.

# షైన్ హై స్కూల్ లో ఎస్సై రైటింగ్ కాంపిటీషన్.



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జూలై 30:టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ వారు స్థానిక షైన్ హై స్కూల్ లో ఎస్సై రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్ హయ్యర్ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరు ఈ కాంపిటీషన్ లో చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షైన్ హై స్కూల్ కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ, ఇలాంటి కాంపిటీషన్స్ వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని, ఇలాంటి కాంపిటీషన్స్ వల్ల పిల్లల ఆలోచన ధోరణి చురుగ్గా మారుతుందని అన్నారు. ఈ కాంపిటీషన్ నిర్వహించినందుకు టాటా బిల్డింగ్ ఇండియా వాళ్లకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మియా, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది నిర్వహించారు.

# చైతన్య పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి.




సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) జూలై 30:సూర్యా పేట శ్రీ చైతన్య పాఠశాల పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు చింత నవీన్ డిమాండ్ చేశారు. విద్యానగర్ లో శ్రీ చైతన్య పాఠశాలకు సంబంధించిన పుస్తకాలను అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జులై రెండో తారీఖున మండల ఎంఈఓ, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో డీఈఓ ఆదేశాల మేరకు సూర్యాపేట ఎంఈఓ పాఠశాల కు చెందిన పుస్తక దుకాణాన్ని సీజ్ చేశారు. ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మంగళవారం పుస్తక దుకాణాన్ని సందర్శించగా ముందు వైపు ద్వారం నుంచి కాకుండా వెనుకవైపు డోర్ నుంచి యధావిధిగా పుస్తకాల ను విక్రయిస్తున్నారని ఎన్ఎస్ యు ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వతంగా పుస్తక దుకాణాన్ని సీజ్ చేసే విధంగా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఎంఈఓ వివరణ:

ఎంఈఓ ను చరవాణిలో సంప్రదించగా ఎన్ ఎస్ యు ఐ నాయకుల ఫిర్యాదు మేరకు డీఈఓ ఆదేశాల మేరకు శ్రీ చైతన్య పాఠశాలకు సంబంధించిన పుస్తక దుకాణాన్ని జులై 2 న సీజ్ చేసినట్లు తెలిపారు. కాగా సీజ్ చేసిన అనంతరం డిఇవో కు రిపోర్ట్ అందజేశానని పేర్కొన్నారు. కాగా పాఠశాల వారు పుస్తక దుకాణానికి సంబంధించి తనను సంప్రదించలేదన్నారు మరలా ఇదే విషయంపై డిఇఓ కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

# ఘనంగా ఓసి-4 దుర్గ కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ జన్మదిన వేడుకలు

మణుగూరు, జూలై 30 (భారతశక్తి): పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఉపరితల గని -4 దుర్గా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ (డి.ఐ.ఎమ్.పి.ఎల్) మేనేజర్ ఎస్.ఎన్ ముత్తు కుమార్ జన్మదిన వేడుకలు నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మంగళవారం (డి.ఐ.ఎమ్.పి.ఎల్) గ్యారేజ్ నివాసంలో నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులందరి ఆధ్వర్యంలో మేనేజర్ ముత్తు కుమార్ కేక్ కట్ చేశారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని నేతాజీ వాకర్స్ క్లబ్ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు నేతాజీ వాకర్స్ క్లబ్ మణుగూరు అని ముద్రించిన మెమోంటోను అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ ముత్తు కుమార్ మాట్లాడుతూ దుర్గా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో 1000 మంది వరకు ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రవేట్ కంపెనీలో కష్ట నష్టాలు ఉంటాయన్నారు. అయిన ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన మణుగూరు పట్టణ ప్రజలు సోదర భావంతో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఆదరిస్తున్నారని కొనియాడారు. ప్రత్యక్షం, పరోక్షంగా సహాయ సహకారాలు



అందిస్తున్న మణుగూరు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, వాణిజ్య వ్యాపారస్తులు, నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులకు ఋణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు సామా శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామూర్తి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, కనుకు రమేష్, హతి రామ్, తిరుపతిరావు, వినీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు.





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జూలై 30:భావితరాలకు పచ్చదనం ఇచ్చే మొక్కలు పెంచే వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రఘునాథపాలెం మండలం జింకల తండా గుట్ట వద్ద వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుకోసం మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. గుర్తించిన స్థలంను ఎర్రమట్టితో చదునుచేసి మంత్రులతో విఐపి మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం క్రింద బ్లాక్ ప్లాంటేషన్ కొరకు జిల్లాలో గుర్తించిన స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలో అందుబాటులో ఎన్ని ఎత్తైన మొక్కలు ఉన్నాయి, బయట నుంచి ఎన్ని తెప్పించుకోవాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని అన్నారు. నాటిన మొక్కలకు రెగ్యులర్ గా నీళ్ళ అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఎంపీడివో, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఏటీసి కోర్సుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలి.

**-పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలి.**

**-ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలి.**

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జూలై 30:ఐటిఐ, ఏటిసి సెంటర్ లలో ఉన్న కోర్సుల గురించి జిల్లాలో విస్తృత ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఐటిఐ ప్రవేశాలు, అక్షరాస్యత, పారిశుద్ధ్య నిర్వహణ, పెట్రోలు



పంపు ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో బి.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్ ప్రతినిధులతో కలిసి గుర్తించిన స్థలాలను పరిశీలించి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అనుకూలంగా ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, రఘునాథపాలెం, మధిర, సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలం తహసీల్దార్ల సమన్వయంతో ఎంపిక చేయాలని అన్నారు. ప్లాంట్ నిర్మాణానికి గల అవకాశాలపై రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఐటిఐ, ఏటిసి కేంద్రాలలో మొత్తం 255 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలను కవర్ చేస్తూ ఐటిఐ, ఏటిసి కోర్సుల పట్ల యువతకు అవగాహన కల్పించాలని, వీటికి జెడ్పీ సీఈఓ, మున్సిపల్ కమీషనర్ పూర్తి సహకారం అందించాలని అన్నారు.

ఐటిఐ, ఏటీసీ సెంటర్ లో అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల గురించి చిన్న, చిన్న వీడియోలు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని అన్నారు. ఇంటర్ డ్రాప్ ఔట్ విద్యార్థుల వివరాలను సేకరించి, వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సుల గురించి వివరించి వారికి ఆసక్తి కల్గిన కోర్సులో జాయిన్ చేయాలని అన్నారు.


ఖమ్మం జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల పరిధిలో చదవడం, రాయడం రాని వారిని గుర్తించాలని అదనపు కలెక్టర్ అదనపు డి.ఆర్.డి.ఓ. ను ఆదేశించారు. అక్షరాస్యత పెంచడం పై రిసోర్స్ పర్సన్ కు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన 10వ తరగతి పాస్ కాని ప్రజలకు అవగాహన కల్పించి ఆగస్టు 5 వరకు ఓపెన్ స్కూల్ లో జాయిన్ చేయాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులను చేసామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎక్కడైనా టాయిలెట్ మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులకు మున్సిపాలిటీల ద్వారా అవసరమైన ప్రతిపాదనలు ఆగస్టు 10 లోపు అందించాలని అన్నారు.

మున్సిపాలిటీలలో ఉన్న జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేని పక్షంలో 5 కంప్యూటర్ లతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల వివరాలు, అందుబాటు లో ఉన్న సీట్లపై మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్డీఓ నరసింహా రావు, అడిషనల్ డిఆర్డీవో జయశ్రీ, ఖమ్మం మున్సిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవా మద్యం పట్టి వేత



సంగారెడ్డి (భారత శక్తి ప్రతినిధి )జూలై 30:సర్పంచి ఎన్నికలు త్వరలో రానున్నాయి, ఎన్నికల్లో పోటీ చేయాలంటే మాత్రం ఇప్పటి నుంచి గ్రామస్థులను, ఓటర్లను కాకా పట్టక తప్పదు. ఈ అలోచలను మదిలో పెట్టకొని కుటుంబ సభ్యులతో గోవాకు వెళ్లారు. అక్కడ గోవా అంతటా పర్యాటించారు. కారులో వెళ్లిన కుటుంబం పెద్ద అడిసెపల్లి నల్లగొండ జిల్లాకు బయలుదేరారు. తిరుగు ప్రయాణం లో ఏకంగా 162 మద్యం బాటిళ్లను తక్కువకు వస్తున్నాయని కొనుగోలు చేసుకొని, కారులో నింపుకొని వస్తున్న సమయంలో పక్కా సమాచారం అందుకున్న డిటిఫ్ ఎస్సై హన్మంతు సింబ్బంది కలిసి జహీరాబాద్ చీరాగ్‌పల్లి ఎక్సైజ్ చెక్‌పోస్టు తనిఖీలు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 1.50 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. మద్యాంతోపాటు కారును కూడ సీజ్ చేశారు. 112 ఫుల్ మద్యం బాటిళ్లు ,50 బాటిళ్లు 330 ఎంఎల్ బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ లిక్కర్ కేసులో జయంత్ రెడ్డి అనే వ్యక్తిని

అరెస్టు చేయబడినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం తెలిపారు .ఈ దాడిలో డీటీఎఫ్ సంగారెడ్డి టీమ్, జీహీరాబాద్ ఎక్సైజ్ స్టేస్ టీమ్, జహీరాబాద్ చెక్‌పోస్టు టీమ్ పాల్గొన్నారు. గోవా మద్యం బాటిళ్లను పట్టు కున్న టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం, మెదక్ డిప్యూటి కమిషనర్ జె.హరి కిరణ్, ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చంద్‌లు అభినందించారు.

# మలేరియా, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి.

ములుగు జిల్లా ప్రతినిధి, జులై 30 (భారత శక్తి) : వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణ పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్.టి. ఎస్. వైద్యాధికారులను ఆదేశించారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులకు వైద్యాధికారులు అందిస్తున్న సేవలు, ఏ విధంగా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అవుట్ పేషంట్ వైద్య సేవలకు రోజుకు ఎంతమంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని, డ్రగ్స్టోర్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో మానవ వనరుల కొరత ఏమైనా ఉన్నాయా అని డాక్టర్లు అడిగి తెలుసుకోనగా, ల్యాబ్ టెక్నీషియన్ ఖాళీగా ఉందని తెలిపారు. త్వరలోనే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రిషిత ఆయుష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పాషా, పి హెచ్ ఎన్ శోభ హెల్త్ సూపర్వైజర్ పుష్పకుమారి, ఫార్మసి ఆఫీసర్ రాజమణి, స్టాఫ్ నర్స్ మునెమ్మ రజిత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన హోంగార్డు కు 15 లక్షల భీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్..

ఖమ్మం (భారత శక్తి ప్రతినిధి ) జూలై 30:


గత ఏడాది నవంబర్ లో విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హోంగార్డు బాణాల రామచారి కి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రముగా గాయపడి తన కాలు కోల్పోయాడు. ఈ నేపథ్యంలో యాక్సిస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు, ప్రమాద బీమా సొమ్ము రూ.



15 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా హోంగార్డు కు అందజేశారు. కాలు కోల్పోయి ఇంటి వద్దనే ఉంటున్న హోంగార్డు కుపోలీస్ కమిషనర్ సూచనలతో వైరా ఎస్ఐ రామారావు చొరవ తీసుకుని విజయవాడ కు చెందిన స్వచ్ఛంద సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ఇటీవల అదునాతన కృత్రిమ కాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హోమ్ గార్డ్ ఆర్ ఐ సురేష్, అప్పలనాయుడు వైరా సబ్ ఇన్స్పెక్టర్ రామారావు , హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బంక శ్రీను, సీసీ. వెంకటేశ్వర్లు, డి రవిబాబు, సిహెచ్ నాగరాజు, డి రమేష్, రహీమ్, జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎనిమిదేళ్ల ముందే మోకీళ్ల నొప్పి గుర్తింపు



మోకాలి కీళ్ల క్షీణించటాన్ని గుర్తించటానికి ఎక్స్‌రే తీస్తుంటారు. ఇందులో మార్పులు కనిపించేసరికే ఎంతోకొంత సమస్య ముదిరిపోయి ఉంటుంది. మరి దీన్ని ముందుగా గుర్తించగలిగితే? అదీ కేవలం రక్త పరీక్షతోనే సాధ్యమైతే? డ్యూక్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు అదే సాధించారు. ఎక్స్‌రేలో మోకీళ్ల క్షీణత సంకేతాలు కనిపించటానికి కనీసం ఎనిమిదేళ్ల ముందుగానే సమస్యను పసిగట్టే రక్త పరీక్షను రూపొందించారు. ఎముక క్షీణత జీవ సూచికల ఆధారంగా ఇది సమస్యను కచ్చితంగా గుర్తిస్తున్నట్టు రుజువైంది కూడా. దీని సాయంతో జబ్బు తలెత్తటాన్నే కాదు.. పురోగతినీ తెలుసుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. మోకాలి కీళ్ల అరగటం తరచూ చూసేదే. నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గించుకోవటం తప్పించి ప్రస్తుతానికి దీన్ని నయం చేసే చికిత్సలేవీ లేవు. సమస్యను తొలిదశలోనే గుర్తిస్తే ముదరకుండా చూసే చికిత్సలను రూపొందించొచ్చు. ఈ దిశగా కొత్త పరీక్ష ఆశలు రేపుతోంది. దీని ద్వారా గుర్తించే జీవ సూచికలను జబ్బు నిర్ధరణతో పాటు పరిశోధనలకూ ఉపయోగించుకోవచ్చు. ఇది సమర్థమైన మందుల తయారీకి దారి చూపగలదు. ఈ పరీక్ష మోకీళ్ల అరుగుదలను 74% వరకూ అంచనా వేస్తున్నట్టు, 85% వరకూ నిర్ధరిస్తున్నట్టు ఇంతకుముందే తేలింది. తాజా అధ్యయనంతో దీని అంచనా సామర్థ్యాలు మరింత కచ్చితంగా రుజువయ్యాయి.

# పార్శ్వనొప్పి వేధిస్తోందా?

పార్శ్వనొప్పి (మైగ్రెయిన్) చాలా ఇబ్బంది పెడుతుంది. ఒక్క తలనొప్పితోనే కాదు, వికారంతోనూ వేధిస్తుంది. దీన్ని రకరకాల కారణాలు ప్రేరేపిస్తుంటాయి. కొన్ని జాగ్రత్తలతో పార్శ్వనొప్పి బాధలను తగ్గించుకోవచ్చు.



నిద్ర సరిగా..

నిద్ర చిత్రమైన ప్రేరకం. మరీ ఎక్కువైనా, తక్కువైనా పార్శ్వనొప్పి తలెత్తొచ్చు. కాబట్టి రోజూ తగినంత నిద్ర పోయేలా చూసుకోవాలి. నిద్ర వేళలను కచ్చితంగా పాటించాలి.

భోజనం మానొద్దు

రక్తంలో గ్లూకోజు మోతాదులు పడిపోతే ముందుగా ప్రభావితమయ్యేది మెదడే. తలనొప్పులకు ఆకలి ఓ ప్రధాన కారణం. అందువల్ల సమయానికి భోజనం చేయాలి. రోజంతా పనిచేయటానికి శరీరానికి అవసరమైన శక్తి లభించేలా చూసుకోవాలి.

కెఫీన్ ఆచితూచి

కాఫీలోని కెఫీన్ పార్శ్వనొప్పిని ప్రేరేపించొచ్చు, తగ్గించొచ్చు. ఇది నొప్పి మందుల సామర్థ్యాన్ని పెంచుతుంది కాబట్టి కొన్ని తలనొప్పి మందుల్లో కెఫీన్‌నూ కలుపుతుంటారు. అయితే మోతాదు ఎక్కువైతేనే సమస్య. అందువల్ల కెఫీన్ విషయంలో ఆచితూచి వ్యవహరించాలి.

వ్యాయామం కీలకమే

కొన్నిసార్లు ఎక్కువ శ్రమతోనూ పార్శ్వనొప్పి ప్రేరేపితం కావొచ్చు. కానీ క్రమం తప్పకుండా, ఒక మాదిరిగా వ్యాయామం చేస్తే మొత్తంగా ఆరోగ్యం ఇనుమడిస్తుంది. తలనొప్పినీ నివారించుకోవచ్చు. వ్యాయామాలను నెమ్మదిగా ఆరంభించి, క్రమంగా వేగం పెంచుకుంటూ రావటం ముఖ్యమని గుర్తుంచుకోవాలి.

ప్రేరకాలకు దూరంగా..

సాధారణంగా పెద్ద శబ్దాలు, ఘాటు వాసనలు, మిరుమిట్లు గొలిపే కాంతుల వంటివి పార్శ్వనొప్పిని ప్రేరేపిస్తుంటాయి. ఇలాంటి ప్రేరకాలకు దూరంగా ఉండాలి. అవేంటో తెలియకపోతే నోట్ పుస్తకంలో ఏం తింటున్నారు? ఎప్పుడు తింటున్నారు? ఎప్పుడు మందులు వేసు కుంటున్నారు? ఎలాంటి లక్షణాలు వస్తున్నాయో రాసుకోవాలి. వీటిని బట్టి తలనొప్పి ఎప్పుడెప్పుడు వస్తుందో, ఏవి ప్రేరేపిస్తున్నాయో తెలుసుకోవచ్చు.

నెలసరికి తగినట్టుగా

హార్మోన్లు మెదడు మీద చాలా ప్రభావం చూపుతాయి. మహిళల్లో నెలసరి సమయంలో పార్శ్వనొప్పి రావటం మామూలే. ఫలదీకరణ జరిగే సమయంలో, నెలసరి నిలిచిపోయే దశలోనూ తలనొప్పి రావొచ్చు. హార్మోన్ల మార్పులు జరిగే సమయంలో మందులు వెంట ఉంచుకోవటం మంచిది.

# పెరుగుతో హుషారు



పెరుగు పేగులకే కాదు.. మూడ్‌కూ మంచిదే. దీనిలోని ల్యాక్టోబాసిలస్ బ్యాక్టీరియా శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి.. కుంగుబాటు, ఆందోళన నివారణకు తోడ్పడుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు గుర్తించారు. ఈ బ్యాక్టీరియా ఎలుకల్లో కుంగుబాటును వెనక్కి మళ్లిస్తున్నట్టు ఇంతకుముందు బయటపడింది. అయితే దీనికి కారణమేంటన్నది తెలియరాలేదు. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనాన్ని చేపట్టారు. రోగనిరోధక వ్యవస్థలో మధ్యవర్తిగా పనిచేసే ఇంటర్‌ఫెరాన్ గామా మోతాదులను ల్యాక్టోబాసిలస్ పర్యవేక్షిస్తున్నట్టు గుర్తించారు. ఇలా ఒత్తిడికి శరీరం స్పందించటాన్ని నియంత్రిస్తున్నట్టు.. కుంగుబాటు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు కనుగొన్నారు. దీంతో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసే ప్రొబయాటిక్స్ తయారీకి కొత్త సాధనాలు దొరికినట్టయ్యిందని భావిస్తున్నారు. మానసిక సమస్యలకు కొత్త చికిత్సల రూపకల్పనకిది దారితీయగలదని ఆశిస్తున్నారు.

# బరువు పెరగకుండా ఉండాలంటే ఏం చేయాలి..!

: ఉద్యోగులు చాలామంది ఆఫీస్‌లో దాదాపు పనిగంటలన్నీ కుర్చీల్లోనే గడిపేస్తుంటారు. లంచ్ బ్రేక్, టీ బ్రేక్ వంటి విరామాల్లో తప్ప ఎక్కువ సమయం కూర్చునే ఉంటారు. దీంతో బరువు పెరిగే సమస్యను ఎదుర్కొంటారు. శారీరక శ్రమ లేకుండా అధిక క్యాలరీలు తీసుకుంటే అది శరీరంలో కొవ్వు పేరుకుపోయేందుకు దారి తీస్తుంది. ఊబకాయం సహా పలు అనారోగ్యాలకు దారితీస్తుంది. అయితే మనం తీసుకునే ఆహారంతో పాటు జీవనశైలి మార్పులతో అధిక బరువు దరిచేరకుండా నిరోధించవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.



ఆఫీస్ నుంచి పనిచేస్తూనే ఫిట్‌నెస్ సాధించేందుకు ఏం చేయాలనే విషయంలో ప్రముఖ న్యూట్రిషనిస్ట్ రుజుత దివేకర్ తన ఇన్‌స్టాగ్రాం ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు. ముఖ్యంగా ఆఫీస్‌కు వచ్చే ముందు ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలని దీంతో ఆకలితో అధికంగా చక్కెరతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోకుండా ఉండే వీలుంది. ఇక ఉదయాన్నే ఛాయ్, కాఫీ, సిగరెట్లు వంటివి తీసుకోరాదని బదులుగా కొబ్బరి నీరు, షెర్బత్, పండ్లు తీసుకుంటే మేలని ఆమె సూచించారు.


# దీర్ఘ జలుబు



కొవిడ్ ఇన్‌ఫెక్షన్ తగ్గినా కొందరికి దగ్గు, కడుపునొప్పి, విరేచనాల వంటివి విడవకుండా వేధించటం తెలిసిందే. నాలుగు వారాలకు పైగా ఇలాంటి లక్షణాలు కొనసాగుతూ రావటాన్ని లాంగ్ కొవిడ్‌గా పరిగణిస్తుంటారు. దీనికి ప్రత్యేక చికిత్సలూ అందించటం చూస్తున్నాం. లాంగ్ కొవిడ్‌కు ప్రధానంగా కొవిడ్-19 తీవ్రత కారణమవుతుంటుంది. అయితే ఒక్క కొవిడే కాదు.. జలుబు, ఇన్‌ఫ్లుయెంజా వంటి సమస్యలూ దీర్ఘకాలం ప్రభావం చూపొచ్చని తాజా అధ్యయనంలో బయటపడింది. దీన్ని లాంగ్ కోల్డ్‌గా భావిస్తున్నారు. పరిశోధకులు 10వేల మందిని ఎంచుకొని దీర్ఘ కొవిడ్‌తో ముడిపడిన 16 వేర్వేరు లక్షణాల గురించి ఆరా తీశారు. వాళ్లు కొవిడ్-19 ఇన్‌ఫెక్షన్‌తో బాధపడ్డారా? ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల బారినపడ్డారా? ఇవేవీ రాలేదా? అని ప్రశ్నించారు. ఈ సమస్యలేవీ రానివారితో పోలిస్తే కొవిడ్ బాధితుల్లోనూ, కొవిడ్ పరీక్ష నెగెటివ్‌గా ఉండి ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల బారినపడ్డవారిలోనూ దీర్ఘకాల ఇబ్బందులు ఎక్కువగా ఉంటున్నట్టు గుర్తించారు. కాకపోతే లక్షణాల్లో కాస్త తేడా కనిపించింది. కొవిడ్ నుంచి కోలుకుంటన్నవారిలో రుచి, వాసన పోవటం, తల తేలిపోతున్నట్టు అనిపించటం, జుట్టు ఊడటం, అతిగా చెమట పోయటం, గుండె వేగం పెరగటం, జ్ఞాపకశక్తి సమస్యలు మరింత ఎక్కువగా, తీవ్రంగా ఉంటున్నట్టు తేలింది. మొత్తమ్మీద కొవిడ్, కొవిడ్ రహిత ఇతర ఇన్‌ఫెక్షన్లూ వివిధ రకాల లక్షణాలకు కారణమవుతున్నట్టు గుర్తించారు. కొందరిలో ఇవి నాలుగు వారాలకు పైగా కొనసాగుతూ వస్తున్నట్టు కనుగొన్నారు. నిజానికి జలుబు ఒకట్రెండు వారాల్లోనే తగ్గిపోతుంది. మరి దీని ఇబ్బందులు దీర్ఘకాలం కొనసాగటానికి కారణమేంటి? ఇన్‌ఫెక్షన్‌ను ఎదుర్కొనే క్రమంలో మన రోగనిరోధక వ్యవస్థ ప్రేరేపించిన వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) కారణం కావొచ్చని భావిస్తున్నారు. ఇన్‌ఫెక్షన్ తగ్గినా వాపు స్పందన అలాగే కొనసాగుతూ రావటం వల్ల దగ్గు, నిస్సత్తువ వంటివి ఎక్కువ కాలం వేధించే అవకాశముంది. వీటిపై అవగాహన లేకపోవటం వల్ల చాలామందిలో గుర్తించలేకపోతున్నారని పరిశోధకులు చెబుతున్నారు. దీర్ఘ కొవిడ్‌తో ముడిపడినవే కాదు, ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల దీర్ఘకాల ప్రభావాల మీదా తమ అధ్యయనం కొత్త విషయాలను వెలువరించిందని వివరిస్తున్నారు.

# నోరు మంచిదైతేనే..

నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందంటారు. ఆరోగ్యం కూడా మంచిదవుతుంది! నోటి ఆరోగ్యానికీ గుండెజబ్బు, మధుమేహం వంటి సమస్యలకూ సంబంధం ఉంటోంది మరి. అంటే నోటిని ఆరోగ్యంగా ఉంచుకోవటం ఇలాంటి జబ్బుల నివారణకూ తోడ్పడుతుందన్నమాట. వయసు మీద పడ్డవారికిది మరింత ముఖ్యం.



గుండెజబ్బు వంటి సమస్యల ముప్పు కారకాలన్నీ మన చేతిలో ఉండవు. ఉదాహరణకు- వయసు. ఇది మీద పడకుండా ఆపలేం. అదృష్టం కొద్దీ ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి వైద్య సంరక్షణతో ఇలాంటి ముప్పులను చాలావరకు తగ్గించుకునే అవకాశముంది. వీటిల్లో అత్యంత ముఖ్యమైంది నోటిని ఆరోగ్యంగా ఉంచుకోవటం. అయితే వయసు మీద పడినవారిలో చాలామందికిది పెద్ద సమస్యగానే నిలుస్తోంది. ఇంతకీ నోటిని శుభ్రంగా ఉంచుకోవటమంటే? రోజుకు రెండు సార్లు (ఉదయం నిద్ర లేచాక, రాత్రి పడుకోబోయే ముందు) మృదువైన పోచలతో కూడిన బ్రష్‌తో పళ్లు తోముకోవటం, ఫ్లోరైడ్ టూత్‌పేస్ట్ వాడుకోవటం. దీంతో దంతాలు, చిగుళ్లు శుభ్రమవుతాయి. రోజూ పళ్ల మధ్య సన్నటి దారంతో శుభ్రం చేసుకోవటం, మౌత్‌వాష్‌తో పుక్కిలించటమూ ముఖ్యమే. వీటితో పళ్ల మధ్య చిక్కుకున్న పదార్థాలు తొలగిపోతాయి. అలాగే ప్రతి ఆరునెలలకు ఓసారి దంత వైద్యుడిని సంప్రదించటమూ తప్పనిసరి. అయితే అన్నిసార్లూ అందరికీ ఇది సాధ్యం కాకపోవచ్చు. వృద్ధులకైతే మరింత కష్టం. సొంతంగా ఆసుపత్రికి వెళ్లటం కుదరకపోవచ్చు. తోడుగా వచ్చేవారు లేకపోవచ్చు.

# కాలి సిరలు ఉబ్బితే?

కాలి సిరలు ఉబ్బితే (వెరికోజ్ వీన్స్) వాటిని తొలగించుకోవటం ఒక్కటే పరిష్కారం. స్క్లిరోథెరపీ, లేజర్ థెరపీ, అలాగే సర్జరీతో సిరలను మూసేయటం లేదా తీసేయటం వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే అదృష్టం కొద్దీ చాలామందికి ఇలాంటి చికిత్సల అవసరం ఉండదు. బిగుతు సాక్స్ ధరించటం వంటి చిట్కాలతోనూ మంచి ఫలితం కనిపిస్తుంది. ఈ సాక్స్ సిరలు ఉబ్బకుండా అదిమి పడతాయి. వీటిని రోజంతా ధరిస్తే నొప్పి, పొడుస్తున్నట్టు అనిపించటం, చిరచిర వంటి ఇబ్బందులు తగ్గుతాయి. ఒకప్పుడు వీటిని ధరించటం నామోషీగా భావించేవారు. ఇప్పుడు రకరకాల రంగుల్లో లభిస్తుండటంతో ఎంతోమంది ధరిస్తున్నారు. ఆకర్షణీయంగానూ కనిపిస్తున్నాయి.



పీచు, పొటాషియం, ఫ్లేవనాయిడ్లతో కూడిన ఆహారం తినటమూ మేలు చేస్తుంది. కూరగాయలు, పండ్లకు రంగును తెచ్చిపెట్టే ఫ్లేవనాయిడ్లు రక్తపోటు తగ్గటానికి తోడ్పడతాయి. ఇలా పరోక్షంగా సిరల ఉబ్బు తగ్గటానికీ దోహదం చేస్తాయి.

కూర్చున్నప్పుడు, పడుకున్నప్పుడు కాళ్లు ఎత్తుగా ఉండేలా చూసుకోవటం మంచిది. గోడకు కాస్త దగ్గరగా వెల్లకిలా పడుకొని, కాళ్లను గోడకు ఆనించి పైకి లేపి, కాసేపు అలాగే ఉన్నా మేలే. గుండె కన్నా కాళ్లు ఎత్తుగా ఉన్నప్పుడు గురుత్వాకర్షణ ప్రభావంతో సిరలు రక్తాన్ని పైకి నెట్టటానికి వీలవుతుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 4-2-252, Subhash Nagar, Hanmakonda, Warangal – 506001, Telangana. Fax: 040-24054446 ,Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50560,Editor: Kesaram Penta Reddy